తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :238 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 11 బుధవారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur



రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..!!


అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం

మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
97050 43131 | 99484 62690

రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్‌పై

## అవిశ్వాస తీర్మానం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

రాజ్యసభ నుంచి తాము తరచూ వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానంపై ఇండియా కూటమి పార్టీలైన తృణమూల్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్ వాదీపార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలకు చెందిన 50 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. ఎంపీలు సంతకాలు చేసిన ఈ నోటీసులను రాజ్యసభ సెక్రటేరియట్‌కు సమర్పించారు.

వివరాలు 2లో

రేవంత్ రెడ్డి ప్రభుత్వం

# ప్రజా ప్రభుత్వం

ఎన్ని ఇబ్బందులొచ్చినా

ప్రజావాణి కొనసాగిస్తాం

కేసీఆర్ పాలనలో తెలంగాణ

రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని.. నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదలై నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చున్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

తెలంగాణ నేతన్నలకు

## శుభవార్త

త్వరలోనే చేనేత రుణమాఫీ

మంత్రి తుమ్మల కీలక ప్రకటన



**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

వివరాలు 2లో

ఇది ప్రజాపాలన కాదు..

## ప్రజాపీడిత పాలన

కాంగ్రెస్ ఒక్క హామీని సక్కగా నిలబెట్టుకోలేదు : కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా అధికారంలోకి రావాలని ఇష్టంవచ్చినట్లు హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయటానికి నానా కారణాలు చెబుతుందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల వేదన అరణ్య రోదనగానే మిగిలిందని విమర్శించారు. రైతులను చెరబట్టారని, పేదల ఇండ్లు కూలగొట్టారని ధ్వజమెత్తారు. రైతుబంధు ఎత్తేశారని, రైతుబీమాకు పాతరేశారని, కేసీఆర్ కిట్,

వివరాలు 2లో

ఇండియా కూటమికి

మమతాబెనర్జీ నాయకత్వాన్ని

## సమర్థిస్తున్నా :

లాలూప్రసాద్‌యాదవ్



**న్యూఢిల్లీ,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

ఇండియా కూటమికి నాయకత్వాన్ని వహించే విషయంలో బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి సపోర్టు ఇస్తున్నట్లు ఆర్జేడీ నేత లాలూ ప్రసాద్ యాదవ తెలిపారు. ఇండియా కూటమిని నడిపించే బాధ్యత ఆమెకు అప్పగించాలన్నారు. కూటమికి నాయకత్వం వహించేందుకు రెఢీ ఉన్నట్లు తృణమూల్ కాంగ్రెస్ నేత మమతా బెనర్జీ ఇటీవల పేర్కొన్నారు. కూటమి వ్యవహరిస్తున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేసిన ఆమె.. అవకాశం వస్తే ఛార్జ్ తీసుకోనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ అభ్యంతరాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని, ఇండియా కూటమిని లీడ్ చేసేందుకు మమతాకు అనుమతి ఇవ్వాలని లాలూప్రసాద్ తెలిపారు.

వివరాలు 2లో



ఈనెల 17న తెలంగాణలో

## రాష్ట్రపతి పర్యటన

**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

ఈ నెల 17 నుంచి తెలంగాణలో రాష్ట్రపతి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు.

వివరాలు 2లో

## మీ పనైపోయింది బిడ్డా ..

అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నేతలు కళలు కంటున్నారు

బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం



**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

తెలంగాణ తల్లి విగ్రహంపై అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం కంటిన్యూ అవుతోంది. బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

వివరాలు 2లో

ఆటో డ్రైవర్లకు

## రూ.10 లక్షల ఇన్సూరెన్స్

ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం

ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం



**న్యూఢిల్లీ,డిసెంబర్10తెలుగు వెలుగు:**


అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆటో డ్రైవర్లపై ఆమ్? ఆద్మీ పార్టీ-ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం కురిపించారు.

వివరాలు 2లో

## కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

కేటీఆర్, కవితకు కుక్క కూడా ఓటు వేయదు

బీజేపీ ఎంపీ అర్వింద్ తీవ్రవ్యాఖ్యలు



**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# సంపాదకీయం

## విజయోత్సవాలు ముగిశాయి...
## హామీల సంగతేంది!

రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుని ఘనంగా విజయోత్సవ సంబరాలు చేసుకుంది. ఇందులో తప్పు పట్టవలసినది ఏమీ లేదు. ఐతే, విజయోత్సవాలు జరుపుకునే సందర్భంలో తాము ఏం సాధించాం అనేది చెప్పడం సంప్రదాయం. ఈ సంవత్సర కాలంలో ఏమైనా పొరపాట్లు చేశామా, తప్పుడు నిర్ణయాలు తీసుకున్నామా అని ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన సందర్భం కూడా ఇదే. అయితే అధికార పార్టీలు సత్సంప్రదాయన్ని పాటించటం లేదు అనేది నిజం. పాలక పార్టీలు బలహీనపడడానికి కారణం కూడా ఇదే. ఇందుకు బీఆర్ఎస్ ఓటమే ఒక పెద్ద ఉదాహరణ. అధికారంలో ఉన్నపుడు ఆత్మపరిశీలన చేసుకొని ప్రజాభిప్రాయాన్ని అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్లి వుంటే అంత సులభంగా ఓడిపోయేది కాదేమో. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కొన్ని వాగ్దానాలు చేసింది. గెలిచిన తర్వాత ఆ వాగ్దానాలను అమలు చేయడానికి నానా తంటాలు పడుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల మీద వడ్డీలు కట్టడం, అలాగే అప్పులో కొంతభాగం తీర్చడంలో ఆర్థిక వెసులుబాటు లేకుండా పోయింది. రైతాంగం అప్పులు మాఫీ చేయడానికి ఎంత ఇబ్బందిపడ్డారో చూసాం. ఈ రుణ మాఫీ సైతం రైతులు అందరికీ చేయలేకపోయారు. ఇక కౌలు రైతుల రుణాల సమస్య తీవ్ర సవాలుగానే ఉంది. కాంగ్రెస్ ఏడాది పాలనలో కౌలు రైతులు కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాబట్టి, రైతుల దురవస్థలను తొలగించాల్సింది ప్రభుత్వమే.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగానే అమలు చేస్తోంది. గ్యాస్ సబ్సిడీ ఇస్తున్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ సరఫరా చేస్తున్నారు, ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించి పరిమితిని పదిలక్షలు చేసారు. అందరికీ నాణ్యమైన వైద్యం ప్రభుత్వ రంగంలో అందేలా చర్యలు తీసుకోవాలి. ఈ చర్యలు తీసుకున్నా తెలంగాణ ప్రభుత్వం తనకు తాను కొన్ని సమస్యలను సృష్టించుకుంటున్నది.

పారిశ్రామికీకరణలో భాగంగా అమెరికా వెళ్ళి పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపింది. చాలా ఉత్సాహంగా ముందుకు వచ్చాయి ఫార్మా కంపెనీలు. కాని ప్రపంచంలో చాలా దేశాలు ఈ పరిశ్రమను వదులుకుంటున్నాయి. మందుల ఉత్పత్తి చాలా ఖర్చుతో కూడుకున్నది.. ఫార్మా పరిశ్రమలు విసర్జించే వ్యర్థ, విష పదార్థాలు పర్యావరణ భద్రతకు హాని చేకూర్చేవి. జల, వాయు కాలుష్యాలు సరేసరి. అందుకే సంపన్న దేశాలు ఆ పరిశ్రమలను అభివృద్ధి చెందుతున్న దేశాలకు తరలిస్తున్నాయి. కనుకనే భారత్ లాటి వర్ధమాన దేశాలు అడిగనదే తడవుగా చాలా పెద్ద ఎత్తున వస్తాయి. ఈ పరిశ్రమ అనుభవం దాని పర్యవసానం మన పటాన్‌చెరువు ప్రాంతాన్ని చూస్తే అర్థమవుతుంది. . అలాగే ఇంధన సమృద్ధిని సమకూర్చుకోవడానికి ఇథనాల్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంట్లో భాగంగా తెలంగాణలో ఇలాంటి ముప్పై పరిశ్రమలు పెట్టాలనుకుంటున్నారు. రాష్ట్ర పాలకులు ఈ నిర్ణయాలు అమలు చేసేముందు నారాయణపేట జిల్లా చిత్తనూరు వెళ్ళి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు చూస్తే ఫార్మా పరిశ్రమను ప్రోత్సహించరు. మనం మన అనుభవాల నుండి ఎందుకు నేర్చుకోవడం లేదనేది ఒక చిక్కు ప్రశ్న.

ఏ సమాజ అభివృద్ధికైనా విద్య, వైద్యం చాలా కీలకమైనవి. బీఆర్ఎస్ సర్కార్‌ని ఏ తప్పుకు అయినా క్షమించవచ్చు కాని విద్యారంగ విధ్వంసం విషయంలో క్షమించడం చాలా కష్టం. తెలంగాణలోని ఏ విశ్వవిద్యాలయం గురించీ ఇప్పుడు గర్వంగా చెప్పుకోలేం. ఒకనాడు ఉస్మానియా విశ్వవిద్యాల యం దేశంలో అత్యంత ప్రతిష్ఠ గల ఐదారు విశ్వవిద్యాలయాలలో ఒకటి. బీఆర్ఎస్ ఎందుకు విద్యను ఇంత నిర్లక్ష్యం చేసిందో అర్థం కాదు. ఆ పార్టీ ఓటమికి అదొక బలమైన కారణం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తూనే విద్యావేత్తలు కలిసి ఈ సమస్యను ప్రస్తుత ప్రభుత్వానికి చాలా విపులంగా చెప్పారు. విద్యకు తమ మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన మేరకు 15శాతం బ్జడెట్‌లో కేటాయించాలని కోరారు. మరి 2024?25 వార్షిక బ్జడెట్‌లో గత బ్జడెట్ కంటే కేవలం 0.7శాతం మాత్రమే పెంచారు. విద్యా కమిషన్ నొకదాన్ని ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే చెప్పింది. ఎట్టకేలకు నియమించింది. కమిషన్ ఒకవైపు తన కర్తవ్య నిర్వహణ చేస్తున్న క్రమంలోనే స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఫాషన్ యూనివర్సిటీ అని ప్రకటించారు. ఇలాంటి విశ్వవిద్యాలయాలు ప్రారంభించినపుడు వాటి సాధకబాధకాల గురించి కమిషన్‌కి నివేదిస్తే ఆ నిపుణల సంఘం వాటిని పరిశీలించి ఇచ్చే సలహాల మేరకు విధాన నిర్ణయం చేయడం మంచిది.

ఇక నిరుద్యోగ విషయం ఇదొక అంతు లేని సమస్య. నయా ఆర్థిక విధానాలు ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగుల సంఖ్యను పెంచుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నియామకాలు ఒక నినాదంగా ముందుకు వచ్చాయి. రాష్ట్రంలో కొన్ని వేల ఉద్యోగాలకి లక్షల మంది పోటీపడుతున్నారు. ప్రభుత్వం అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేకపోవచ్చు కాని ఒక సమగ్రమైన ఎంఎ÷-లాయ్‌మెంట్ పాలసీ ఉండాలి. ఏ ఏ పరిశ్రమలు ఎక్కువ ఉద్యోగాలను సృష్టించగలవో పరిగణనలోకి తీసుకోవాలి. ఎలాంటి పారిశ్రామిక విధానం కావాలో సమగ్ర సమాలోచనలతో నిర్ణయించుకోవాలి.

మొన్నటి ఎన్నికల్లో నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీ గెలుపుకి చాలా శ్రమపడింది. కాంగ్రెస్ నిపుణులతో ఒక కమిటీ వేసి ఈ మొత్తం సమస్యకు పరిష్కారమేమిటో సలహా ఇవ్వవలసిందిగా కాంగ్రెస్ కోరాలి. ఆ పార్టీ అధికారంలో ఒక ఏడాది కాలాన్ని పూర్తిచేసుకున్న సందర్భంలో ప్రభుత్వ సాఫల్య వైఫల్యాలను నిష్కర్షగా చెప్పడం సముచితం. పార్టీ హితవరులు చేసే హెచ్చరికల మేరకు ప్రభుత్వపరంగా జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుని సుపరిపాలననందించడం తెలంగాణలోను, దేశ వ్యాప్తంగాను జాతీయ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుకు అత్యవసరం.

### రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్‌పై
## అవిశ్వాస తీర్మానం

మొదటి పేజీ తరువాయి

చైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు లేచి నిలబడినపుడు చైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వాలని, కాని కాంగ్రెస్ అధ్యక్షుడు, సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను చైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్ష ఎంపీలు వాదిస్తున్నారు. పార్లమెంటరీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలని, కాని తాము ఫిర్యాదు చేసిన ప్రతిసారి తమను ఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేందుకు చైర్మన్ ప్రయత్నిస్తున్నారే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతిపక్ష నాయకుడు ఒకరు తెలిపారు.

### ఇది ప్రజాపాలన కాదు..
## ప్రజాపీడిత పాలన

మొదటి పేజీ తరువాయి

న్యూట్రిషన్ కిట్ మాయం చేశారని, అమ్మవడిని ఆగం చేశారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగదొక్కారని చెప్పారు. హామీల అమలు అడిగిన ఆడబిడ్డలు, ఆశాలను అవమానించారని మండిపడ్డారు. టీఎస్ టీజీగా చేసి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించారన్నారు. తెలంగాణ బిడ్డలు లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి ఆత్మబలిదానాలతో ఉద్యమిస్తున్నప్పుడు.. సమైక్యవాదుల పంచనచేరి వంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో ఇప్పుడు ఏకంగా అమ్మనే మార్చారని విమర్శించారు. చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటేనని చెప్పారు. తెలంగాణ అన్నీ గమనిస్తున్నది, కాలంబు రాగానే కాటేసి తీరుతుందన్నారు.

## మీ పనైపోయింది బిడ్డా ..

మొదటి పేజీ తరువాయి

మీరు అధికారంలోకి వస్తామని కళలు కంటున్నారని, మీ పనైపోయింది బిడ్డా తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. రాజకీయం కోసం బీఆర్ఎస్ దిగజారి మాట్లాడుతోందని ఆరోపించారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్యంగా కవిత, కేటీఆర్ మరింత దిగజారి మాట్లాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చట్టసభల ద్వారా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, విగ్రహం టచ్ చేసి చూడండంటూ కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుకు ఛాలెంజ్ విసిరారు. తెలంగాణ తల్లి విగ్రహం ఇప్పుడు తెలంగాణ ప్రజల సొంతమన్నారు. తెలంగాణ తల్లి ఆవిష్కరణ జరిగి ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణ తల్లికి మట్టి గాజులే ఉంటాయి, ఆభరణాలు ఉండవన్నారు. కవిత మాటలు మరోలా ఉన్నాయన్నారు. అందుకే తెలంగాణ తల్లిలో బీదరికం కనిపిస్తోందన్నారు.కేసీఆర్ ఆనాడు ఏర్పాటు చేసిన విగ్రహం కేవలం శ్రామికవర్గానికి సంబంధం లేకుండా ఉందంటూ అభ్యంతరాలు వచ్చాయన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం విషయంలో కేసీఆర్ అధికారికంగా జీవోలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పదేళ్లలో అసెంబ్లీ అంటే ఫామ్‌హౌజ్, సెక్రటేరియేట్ అంటే ప్రగతి భవన్‌గా భావించిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణ తల్లి విగ్రహాన్ని గాంధీభవన్ తరలిస్తామని నేతలు చెప్పడంపై మండిపడ్డారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

### ఆటో డ్రైవర్లకు
## రూ.10 లక్షల ఇన్సూరెన్స్


మొదటి పేజీ తరువాయి

ఢిల్లీ ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల వరకు లైఫ్? ఇన్సూరెన్స్? ప్రకటించారు. దీంతో పాటు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కూడా ప్రకటించారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్ల కూతుళ్ల పెళ్లిళ్లకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆటోవాలాలకు యూనిఫాం అలవెన్స్? కింద ఏడాదికి రెండు సార్లు రూ.2,500 చొప్పున ఇస్తామని చెప్పారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు ఉచిత కోచింగ్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కోండ్లి నియోజకవర్గంలోని ఓ ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులతో కేజ్రీవాల్ మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం హామీలు ప్రకటించారు. ఈ సందర్భంగా 'పూచో' యాప్?ను ప్రారంభించారు అరవింద్ కేజ్రీవాల్. రిజిస్టర్డ్? ఆటో డ్రైవర్ల మొబైల్? నంబర్స్?తో ఓ డేటాబేస్?ను ఢిల్లీ? ఇంటిగ్రేడెట్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్? అభివృద్ధి చేసింది. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు డ్రైవర్? నంబర్?కు కాల్? చేసి రైడ్ బుక్? చేసుకోవచ్చు.ఇదిలా ఉండగా, ఢిల్లీలో ఉన్న 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, కాంగ్రెస్?తో హోరాహోరీగా పోరాడుతున్న ఆప్?, వరుసగా మూడోసారి అధికారాన్ని దక్కించుకోవాలని తహతహలాడుతోంది.

### కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి
## ఎస్ఎం కృష్ణ కన్నుమూత

### సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు

బెంగళూరు,డిసెంబర్10తెలుగు వెలుగు:




కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ (92) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని సదాశివనగర్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన స్వగ్రామం మద్దూరులోని సోమనహళ్లిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఎస్?ఎం కృష్ణ మృతి నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం 3 రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. పూర్తి అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్?ఎం కృష్ణ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. 'కృష్ణ ఒక అద్భుమైన నేత. అన్ని వర్గాల ప్రజల నుంచి అభిమానాన్ని అందుకున్నారు. తన జీవితాంతం ఇతరుల కోసం పాటు పడ్డారు. కర్ణాటక సీఎంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. ప్రత్యేకంగా మౌలిక సదుపాయల కల్పనపై ఆయన ఎక్కువ దృష్టి సారించారు. ఎస్ఎం కృష్ణలో గొప్ప పాఠకుడు, ఆలోచనాపరుడు ఉన్నారు' అని ఎక్స్? వేదికగా తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు నేతలు ఎస్?ఎం కృష్ణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మైసూర్‌లోని మహారాజా కళాశాలలో ఎస్ఎం కృష్ణ పట్టభద్రుడయ్యారు. బెంగళూరులోని ప్రభుత్వ న్యాయ కళాశాలలో చదివారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో గుర్తింపు పొందారాయన. 1971- 2014 వరకు, అతను వివిధ సమయాల్లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. డిసెంబర్ 1989 నుండి జనవరి 1993 వరకు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పని చేశారు. ఆ తర్వాత ఎస్ఎం కృష్ణ 1999- 2004 వరకు కర్ణాటక 16వ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆయన హయాంలో ఐటీ ఇండస్ట్రీలో అభివృద్ధిలోకి వచ్చింది. ఆ తర్వాత 2004-2008 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా, కేంద్ర విదేశాంగ మంత్రిగా పని చేసిన అనుభవం ఆయన సొంతం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, కర్ణాటకలో మారిన పరిస్థితుల నేపథ్యంలో 2017 మార్చిలో బీజేపీలో చేరారు. చివరిసారిగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో చేరినప్పుడు బహిరంగంగా ప్రచారం చేశారు. ఆ తర్వాత ఆయన క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కర్ణాటక అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అన్నీఇన్నీ కావు.

### తెలంగాణ నేతన్నలకు
## శుభవార్త

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేసినట్లు చెప్పారు. మొత్తం 4 విడతల్లో దాదాపు 25 లక్షల రైతుల అకౌంట్లలో రూ.22 వేల కోట్ల నగదు జమ చేసినట్లు చెప్పారు. తాజాగా... తెలంగాణలోని నేతన్నలకు సైతం మంత్రి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో చేనేత రంగం సమగ్రాభివృద్ధికి రూ.238 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. అన్నదాతల మాదిరిగానే చేనేత కార్మికులకూ రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామన్నారు. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే చేనేత రుణమాఫీ అమలుచేస్తామన్నారు. ' చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి కల్పనకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అన్ని ప్రభుత్వశాఖలు తమ అవసరాల కోసం చేనేత వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలి. ప్రైవేటుసంస్థల వద్ద కొనుగోలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు సంబంధించిన బకాయిలను చెల్లించలేదు. దాంతో ఆ భారం మా ప్రభుత్వంపై పడింది. రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమం కోసం బతుకమ్మ చీరలు, ఇతర పథకం కింద రూ.428 కోట్లు విడుదల చేశాం. నేతన్నకు చేయూత పథకం కింద మరో రూ.290.09 కోట్ల బకాయిలు విడుదల చేశాం. మరమగ్గాల పథకం కింద చేనేతలను ఆదుకునేందు రూ.5.45 కోట్లు, 10 శాతం నూలు సబ్సిడీ కింద మరో రూ.37.49 కోట్లు, పావలావడ్డీ కింద రూ.1.09 కోట్లు చేనేతల సంక్షేమానికి విడుదల చేశాం.' అని మంత్రి తుమ్మల వెల్లడించారు. చేనేత కార్మికుల ఉపాధి కోసం.. ప్రతి ఏడాది 64.70 లక్షల మంది స్వయంసహాయక సంఘాల మహిళలకు రెండు చొప్పున ఏకరూప చీరల పంపిణీ పథకాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. జాతీయ చేనేత సాంకేతిక సంస్థ కి త్వరలోనే శాశ్వత క్యాంపస్ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని స్పష్టం చేసారు. చేనేతలను ఆదుకుంటామని.. వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

### ఈనెల 17న తెలంగాణలో
## రాష్ట్రపతి పర్యటన

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లో ఉంటారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనను సంతృప్తికరంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తగిన రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను శాంతికుమారి ఆదేశించారు. పాములు పట్టేవారిని నియమించి పాము పట్టే పనిని ముందుగానే పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశించారు. అలాగే, %+నవీజ% సమన్వయంతో %ఞా% నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. తేనెటీగలను పట్టుకోవడం ముందుగానే జరిగేలా చూడాలని %+నవీజ% అధికారులను ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రపతి నిలయం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, జారీ చేసినవన్నీ ముందుగానే పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితోపాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అవసరమైన బారికేడ్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని %= ఢ దీ% శాఖను ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని %హీూఖణ% శాఖను ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు.

## కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమే

మొదటి పేజీ తరువాయి

ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్, కవితలకు వచ్చే ఎన్నికల్లో కుక్క కూడా ఓటు వేయదని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ ఇప్పుడు ఒక ఎమ్మెల్యే మాత్రమేనని గుర్తుంచుకోవాలని సూచించారు. తాను ఎప్పుడూ ఫైర్ బ్రాండ్‌నే అని మీడియా ప్రతినిధులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. నా బండి నా చేతిలోనే ఉందని... సమయాన్ని బట్టి తాను గేర్ మారుస్తానని, అప్పుడే స్పీడ్ మారుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ తల్లి విగ్రహం పేరుతో పిచ్చి రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు.

## పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్ఠంభన

### ఉభయసభలు నేటికి వాయిదా

### విపక్షాల తీరుపై స్పీకర్ ఓంబిర్లా అసహనం

### రాజ్యసభలో చైర్మన్‌పై ఇండియా కూటమి అవిశ్వాసం

న్యూఢిల్లీ,డిసెంబర్10తెలుగు వెలుగు:



అదానీ ముడుపుల వ్యవహారంపై పార్లమెంటు దద్దరిల్లుతోంది. గత కొన్నిరోజులుగా జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో అదానీ ముడుపుల విషయం, మణిపూర్ సంక్షోభంపై చర్చ జరగాలని ప్రతిపక్ష ఎంపీలు ఉభయ సభల్లో పట్టుబడుతున్నారు. అయితే ఈ విషయాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధపడడం లేదు. దీంతో ఉభయసభలూ ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడుతున్నాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన కొద్దిసేపటికే ఉభయసభలు వాయిదాపడ్డాయి. లోక్‌సభ ప్రారంభమైన 6 నిమిషాలకే వాయిదాపడింది. సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఈ సందర్భంగా స్పీకర్ పార్లమెంటు గౌరవాన్ని కాపాడాలని అధికార, ప్రతిపక్ష ఎంపీలను కోరారు. సభలో ఎంపీలు పార్లమెంటు గౌరవాన్ని కాపాడేలా ప్రవర్తిస్తే.. ప్రజల్లోకి మంచి సందేశం వెళుతుంది అని ఆయన అన్నారు. పార్లమెంటులో విపక్షాల నిరసనలపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తంచేశారు. 'మనది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. ప్రజల ఆశలు, ఆకాంక్షలను మనం నెరవేర్చాలి. మనమందరం సభా గౌరవాన్ని కాపాడుకోవాలి. కానీ, గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలు బాగుండటం లేదు' అని ఆయన పేర్కొన్నారు. ఈక్రమంలోనే ఇరు సభలు రేపటికి వాయిదా పడ్డాయి. మరోవైపు సభ వాయిదా అనంతరం అదానీ వ్యవహారంపై కేంద్రప్రభుత్వం సమాధానం ఇవ్వాలని పార్లమెంటు వెలుపల ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేస్తూ నిరసన చేశారు. సభలు వాయిదాల పర్వం నేపథ్యంలో పార్లమెంటు సజావుగా నడపకూడదని ప్రభుత్వం నిర్ణయించుకుందని కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ విమర్శించారు. కాగా, మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. సభలో గందరగోళం నెలకొనడంతో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ మధ్యాహ్నం 12 గంటలకు సభను వాయిదా వేశారు. తిరిగి సభ పారంభమైనా మధ్యాహ్నం 1 గంటకు మరోసారి వాయిదాపడింది. ఇకపోతే పార్లమెంటులో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభకు ఛైర్మన్‌గా ఉన్న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పై కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈక్రమంలో ఆయన పక్షపాతిగా వ్యవహరిస్తున్నారంటూ ఆక్షేపించింది. ఈ అవిశ్వాస తీర్మాణానికి తృణమూల్ కాంగ్రెస్, ఆప్‌తో సహా ఇండియా కూటమి నేతలు మద్దతిచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు 50 మంది ఎంపీల మద్దతు కావాల్సి ఉంటుంది. అయితే, 70 మంది ఎంపీలు తమకు మద్దతుగా సంతకాలు చేశారని కాంగ్రెస్ నాయకురాలు రణజీత్ రంజన్ ఓ మీడియా సంస్థతో పేర్కొన్నారు.

# గ్రూప్ 2 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:

## 15,218 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు అయ్యే అవకాశం.

అధికారులతో సమీక్ష

ఓఎంఆర్ పద్ధతిలో

గ్రూప్2 పరీక్ష

పరీక్షా సమయాలకు అనుగుణంగా ప్రత్యేక

బస్సులు ఏర్పాటు.

జిల్లాలో 41 పరీక్షా

కేంద్రాలు ఏర్పాటు.

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



సంగారెడ్డి జిల్లా

తెలుగు వెలుగు ప్రతినిధి

సంగారెడ్డి, డిసెంబర్ 10:- గ్రూప్-2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాట్లపై పోలీస్ , రెవెన్యూ ,మునిసిపల్ ,ఆరోగ్య శాఖ , పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు ఓఎంఆర్ షీట్ పద్ధతిలో నిర్వహించేందుకు 41 పరీక్ష కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష నిర్వహణ కోసం 41 పరీక్ష కేంద్రాలను ఎనిమిది రూట్ లుగా విభజించినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్ లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్ తో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విదించనున్నట్లు తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 41 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,15218 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు , డిసెంబర్ 16వ తారీకు ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం 5. 30 వరకు, నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు, ఈ పరీక్షలు ఓఎంఆర్ షీట్ పద్ధతిలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని, పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు, పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ టాయిలెట్స్, తాగునీటి వసతి , విద్యుత్ సరఫరాకు అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. సమావేశం లో ఈ అదనపు ఎస్పి సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్యాధికారిని గాయత్రి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోవింద్ నాయక్ , తాసిల్దార్ దేవదాస్, మున్సిపల్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య సంబంధిత సమస్యలపై యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.

స్త్రీ శక్తి అన్ని రంగాలలో రాణిస్తున్న తరుణంలో తమ ఆరోగ్య సమస్యలపై కూడా దృష్టి సారించాలి.

జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్

తెలుగు వెలుగు ప్రతినిధి

పటాన్చెరు 2024 డిసెంబర్10

నాడు యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పోలీసు మహిళా అధికారులు, సిబ్బందికి మహిళల ఆరోగ్య సంబంధిత సమస్యలపై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. మహిళా శక్తి అన్ని రంగాలలో మగ వారితో సమానంగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ, కుటుంబ పరిస్థితుల రిత్యా పని ఒత్తిడికి లోనవుతూ.. మానసికంగా, శారీరకంగా వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడం జరుగుందని అన్నారు. ఇంట్లో మహిళా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని మహిళలు తమ ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యశోద హాస్పిటల్స్ డా..అనూష రావ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీ సమస్యలను డాక్టర్ తో షేర్ చేస్తూ.. డాక్టర్ చెప్పిన సలహాలు సూచనలు పాటించాలని అన్నారు. అనంతరం డా..అనూష రావ్ గారు మాట్లాడుతూ.. పోలీసు శాఖ అంటేనే 24లి7 విధులు నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని, అయినప్పటికీ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యం అని గుర్తు చేస్తూ.. ఒత్తిడిని అదిగమించడానికి యోగా, వ్యాయామం, వంటివి చేయాలని





అన్నారు. మనం పని చేస్తున్న ప్రాంతంలోని సహోద్యోగులతో సత్:సంబంధాలను కొనసాగించడం వలన ఆహ్లాదకర వాతావరణంలో విధులు నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ డా.. అనూష రావ్, అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, పోలీసు డాక్టర్ జ్యోతి, జిల్లా పోలీసు శాఖకు చెందిన మహిళా అధికారులు, సిబ్బంది మరియు సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తలను మృతి చెందిన కుటుంబాలకు అండగా ఉంటా - నిరంజనుడు

కార్యకర్తలను కంటి పాపవలే కాపాడుకుంటా

మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా నిరంజనుడు

బిఆర్ఎస్ పార్టీ జీవిత భీమా చెక్కుల పంపిణీ

ఓటమి,గెలుపులతో సంబంధం లేకుండా అనుక్షణం

ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్న నీళ్ల నిరంజనుడు.

వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 10

తెలుగు వెలుగు న్యూస్,

వనపర్తి పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామములో వివిధ కారణాలతో మరణించిన కార్యకర్తల కుటుంబాలకు బి.ఆర్.ఎస్ పార్టీ జీవిత భీమా చెక్కులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి వారసులకు అందించారు. మొదట బూరమోని శేఖర్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన భార్య జ్యోతికి 2 లక్షలు కేశపాగ బొజ్జన్న రోడ్డు ప్రమాదంలో మరణించారు ఆయన భార్య గోపలమ్మకి 2లక్షలు అదేవిధంగా బూడిదపాడు కు చెందిన గూడెం.రాముడు విద్యుత్తు షాక్ వల్ల మరణించారు. ఆయన తండ్రి గోకారికి 2లక్షల రూపాయల భీమా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కె.సి.ఆర్ కార్యకర్తల సంక్షేమం కోసం ముందుచూపుతో రైతులు భీమా,కార్యకర్తలకు జీవితభీమా ఏర్పాటు చేశారని కుటుంబ పెద్దను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారికి పెద్దకొడుకువల్లె



అండగా నిలిచారని అన్నారు.బూడిదపాడు లో న్యాయవాది కిషోర్ కుమార్ రెడ్డి,నరసింహ రెడ్డి తదితరులు నిరంజన్ రెడ్డి నీ సన్మానించారు.కొత్త సూగుర్ గ్రామములో బి.ఆర్.ఎస్ సీనియర్ కార్యకర్త జూదం.రాజు ఇటీవల మరణించారు వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి తాను అండగా ఉంటానని పిల్లలను చదివించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,గొర్రెల పెంపకం దారుల మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల. అశోక్,మున్సిపల్ చైర్మన్ సాయి కరుణశ్రీ,మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేష్, కర్రెస్వామి, వనం.రాములు, కృష్ణా రెడ్డి,దేవేందర్ రెడ్డి,వేణు రెడ్డి ఎల్లా రెడ్డి, పాతపల్లి గోవిందు,కిషోర్ కుమార్ రెడ్డి,వడ్డే.రమేష్, జూదం.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించండి

## మంత్రి కోమటిరెడ్డిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్

తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరు 20 24 డిసెంబర్10

పటాన్చెరు నియోజకవర్గంలో రహదారులను విస్తరించడంతోపాటు, మరమ్మత్తు పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం బంజారాహిల్స్ లోని మంత్రి నివాసంలో కలిసి, వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు రోడ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలు ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని.. దీంతో వివిధ కాలనీల ప్రజలు, ఈ ప్రాంతంలో ఉన్న ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు నిత్యం ప్రమాదాలబారిన పడుతున్నారని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ప్రధానంగా....పటాన్ చెరు నుంచి శంకర్ పల్లి వరకు ఉన్న డబుల్ లైన్ రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాలని.. ఇందుకోసం 84 కోట్ల రూపాయలు కేటాయించాలని..పటాన్చెరు నుండి ఇంద్రేశం, పెద్ద కంజర్ల మీదుగా బేగంపేట వరకు రహదారి విస్తరణకు 56 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కోరారు.ఎమ్మెల్యే అభ్యర్థన పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. అతి త్వరలో రహదారుల అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులు, విస్తరణ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతుందని మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.




# 3కుటుంబాలకు బిఆర్ఎస్ అండా.. చెక్కులు అందజేసిన

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

తెలుగు వెలుగు పెబ్బేరు

పార్టీ శ్రేణుల సంక్షేమం కోసం..పార్టీ సభ్యులకు ఇన్సూరెన్స్ తీసుకొచ్చింది బి ఆర్ఎస్..పార్టీ సభ్యత్వం ఉన్నవారు ఎవరైనా మృతిచెందితే వారికి ఇన్సూరెన్స్ అందిస్తూ వస్తున్నారు..వివిధ కారణాలతో మరణించిన పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు మంగళవారం ఉదయం రంగాపూర్ గ్రామానికి చెందిన బుర్రమోని శేఖర్ రోడ్డు ప్రమాదంలో మరణించారు,ఆయన భార్య జ్యోతికి రెండులక్షలు,అదే గ్రామానికి చెందిన కేశపాగ బొజ్జన్న రోడ్డు ప్రమాదంలో మరణించారు,ఆయన భార్య గోపాలమ్మకు రెండులక్షలు, బూడిదిపాడు గ్రామానికి చెందిన గూడెం రాముడు విద్యుత్ షాక్ వల్ల మరణించగా ఆయన తండ్రి గోకారికి2లక్షల రూపాయల బీమా చెక్కులను ఆయా గ్రామాల ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కులను అందించిన తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు 18 కోట్ల రూపాయల ప్రీమియం డబ్బులను ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులకు కేటీఆర్ అందించారని పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం 18కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు కడుతూ వస్తున్నామని..ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 950 మంది పార్టీ సభ్యులు చనిపోయారని..వారి కుటుంబాలకు మేము అండగా ఉంటామని.. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, మండల అధ్యక్షులు వనం రాములు అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,గొర్రెల పెంపకం దారుల మాజీ అధ్యక్షులు కురుమూర్తి యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ సాయినాథ్,మునిసిపల్ వైస్ చైర్మెన్ కర్రెస్వామి మాజీ %గ్రా.ఎ.జ% పద్మ వెంకటేష్,కృష్ణా రెడ్డి,వేణు రెడ్డి,ఎల్లా రెడ్డి గోపిబాబు పాతపల్లి గోవింద్ సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ మధు యాదగిరి జూదం వెంకటేష్ గట్టు,కావలి వెంకటేష్,బుచ్చన్న,పాషా రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో కిక్కిరిసిన దత్తాచల క్షేత్రం

## హాజరైన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 10:

మంగళవారం వివిధ గ్రామాల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో దత్తాచల క్షేత్రం కిక్కిరిసిపోయింది. దత్తాచల క్షేత్రం వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా క్షేత్రాధిపతి సభాపతి శర్మ, ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుండి మహా పాదయాత్ర దత్తాక్షల క్షేత్రం వరకుకొనసాగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై పండితులు,రుత్వికుల ఆధ్వర్యంలో ధ్వజరోహణ, కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవములో భాగంగా దత్తాత్రేయ స్వామి వారి నామ సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. క్షేత్ర సన్నిధిలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి దైవచింతన అలవర్చుకోవాలని అప్పుడే సమాజం బాగు పడుతుందన్నారు. గత ప్రభుత్వా హాయం లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వివిధ యాగాలు ,హోమాలు చేసి రాష్ట్రాన్ని పురోగమన దిశగా నడిపించారణి ఈ సందర్భంగా ఆమె కొనియాడారు . దత్తాచల క్షేత్రం మహిమతో దినదినాభివృద్ధి చెందుతూ భక్తుల కోరికలను నెరవేరుస్తుందన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. దత్తాత్రేయ స్వామి వారి కృప కటాక్షము ప్రజలపై ఎప్పుడు ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వావిలాల నరసింహులు, నరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, బైసాని వెంకటేశం గుప్తా, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# బీసీ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు ఎంపీ రావడం సంతోషకరం

**డిసెంబర్ 10 తెలుగు వెలుగు శంకర్పల్లి**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు , బీసీల ఆశా కిరణం మన ఆర్ కృష్ణయ్య వారి ప్రగాఢ ఆకాంక్ష బీసీలు అన్ని రంగాలలో. సామాజిక ఆర్థికంగా విద్యా ఉద్యోగాలలో బీసీలు ఉన్నత స్థానంలో ఉండాలని అహర్నిశలు బీసీల కోసం తన జీవితాన్నే అంకితమిచ్చిన త్యాగధనుడు మన ఆర్ కృష్ణయ్య వారు బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని గుర్తించిన మన బీజేపీ ప్రభుత్వం వారికి సముచిత స్థానం కల్పించాలన్న ఉద్దేశంతో వారికి మన బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యునిగా నియమించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి, మరియు బిజేపి ప్రభుత్వానికి బిసి బంధువులందరి తరపున వారికి రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్ల కృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు

# శంకర్పల్లి మున్సిపల్ లో సీఎం కప్2024 క్రీడలను ప్రారంభించిన

## మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

**తెలుగు వెలుగు డిసెంబర్ 10**

శంకర్పల్లి మండల కేంద్రం బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం సీఎం కప్-2024 క్రీడలను మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్గంలోని చెడు మార్గాలకు పోదని సూచించారు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరాలని సూచించారు . క్రీడలకు కాంగ్రెస్ సర్కారు ప్రోత్సాహం అందజేస్తుందని చైర్పర్సన్ అన్నారు. %వీ=ా% సురేందర్, కమిషనర్ శ్రీనివాస్, ఇన్చార్జి %వీుణా% గిరిరాజు, %వీజుా% అక్బర్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, %ూ×% సత్యనారాయణ, మేనేజర్ అంజనీ కుమార్, %ఎవీ%, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మాజీ సర్పంచుల పోరుబాటకు మద్దతు తెలిపిన

## మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్

**( తెలుగు వెలుగు ప్రతినిధిత డిసెంబర్ 10)**


పెండింగ్ బిల్లుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు తాజామాజీ సర్పంచులు పోరుబాటపట్టారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా చేస్తున్న రిలే నిరహార దీక్షలకు మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మద్దతు పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దాదాపు ఏడాది నుంచి బిల్లుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వివిధ కార్యక్రమాలను చేపట్టిన మాజీ సర్పంచులు పోరాటాన్ని మరింత ఉదృతంగా చేస్తున్నారని ఇందులో భాగంగా నేటి నుంచి అరు రోజుల పాటు తమ నిరసనలు,ధర్నాలు,దీక్షలు,చెయ్యాలనే నిర్ణయానికి మేము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని వారు అన్నారు..కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు అక్కనపల్లి కరుణాకర్, జోగు లక్ష్మీరాజం, మడ్లపల్లి గంగాధర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ లు ఉన్నారు.




# శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయమునకు విరాళం అందించిన దాతలు.

**కొడిమ్యాల:డిసెంబర్10(తెలుగు వెలుగు)**

.కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న "శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి" దేవాలయమునకు కొడిమ్యాల వాస్తవ్యులు నిజాం నవీన్ కుమార్ -మాధవి,కూతుర్లు నిధిప్రియ, నెహార్షిత తల్లిదండ్రులు రాజన్న- చంద్రకళల కుటుంబం కుమార్తె నిధిప్రియ పుట్టినరోజు సందర్భంగా ఆలయానికి "శాశ్వత చందా దారులు గా" 25,116=00/-(ఇరువై అయిదు వేల నూట పదహారు) ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు.ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ,భక్తులు,గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.





# బీమా పరిశ్రమలో చనిపోయిన కార్మిక కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి.

## యాజమాన్య నిర్లక్ష్యం వలెనే ప్రమాదయి యాజమాన్యంపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి

## సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట )**

సదాశివపేట మండలం కోనాపూర్ గ్రామ శివారులో ఉన్న భీమ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుడు కృష్ణ బాబు అనే కార్మికుడు యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం వలెనే చనిపోయాడని , చనిపోయిన కార్మిక కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, చనిపోయిన కుటుంబంలో ఒకరికి పర్మనెంట్ ఉద్యోగం కల్పించాలని, యాజమాన్యం మొక్క నిర్లక్ష్యం వలనే ఈ ప్రమాదం జరిగిందని తక్షణమే యాజమాన్యంపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు భీమా పరిశ్రమలో కృష్ణ బాబు అనే కార్మికుడు చనిపోయాడు. అదేవిధంగా మరో ఇద్దరి కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగే తీరు పరిశీలన చేస్తే యాజమాన్యం ఒక్క నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. కంపెనీ ప్రారంభం నుండి పనిచేస్తున్న కృష్ణ బాబు అనే కార్మిక కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత యజమాన్యంపై ఉంది అన్నారు. కంపెనీలో లోపల పని చేసే సందర్భంలో ప్రమాదవశాత్తు కార్మికుడు మరణించడం దుర్మార్గం అన్నారు. ప్రమాదాలు జరుగుతున్నాయి అంటే కంపెనీ యాజమాన్యం సరియైన సేఫ్టీ సౌకర్యాలు కల్పించకపోవడమే స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు. చనిపోయిన కార్మిక కుటుంబానికి 50 లక్షల రూపాయలు నష్టపరిహారం . చెల్లించాలి . ఆ కుటుంబంలో ఎవరికైనా ఒకరికి తప్పనిసరిగా పర్మనెంట్ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రమాదం జరగడానికి పూర్తి బాధ్యత యాజమాన్యానిదే. అదేవిధంగా మరో ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు అయినాయి అన్నారు వారి వారిని మంచి ప్రైవేట్ ఆస్పత్రిలో ట్రీట్మెంట్ చేయించాలి వారి ఆరోగ్యం బాగు పడే వరకు ఆస్పత్రి ఖర్చులు మొత్తం యాజమాన్యమే భరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంత ప్రమాదాలు జరుగుతున్న ఇన్స్పెక్టర్ ఆఫ్



ఫ్యాక్టరీస్ అధికారులు రావకపోవడం దుర్మార్గమన్నారు .పరిశ్రమను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల మరణానికి కారణమైన యజమానియంపై కేసు నమోదు చేసి శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల కార్మికులను కలుపుకొని భవిష్యత్తులో ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు

# సంగారెడ్డి నియోజకవర్గపు పాస్టర్స్ కూడిక

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సదాశివపేట**

సంగారెడ్డిలో యునైటెడ్ క్రిష్టియన్ ఫోరం ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గపు పాస్టర్స్ కూడిక జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణా క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ "దీపక్ జాన్" గారు మరియు టిజిఐఐసి చైర్మన్ "శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి" గారు అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమమంతా ప్రార్థనలతో, వాక్య పరిచర్యతో జరిగించిన "దేవునికి స్తోత్రము" - పాస్టర్ ప్రేమ్ కుమార్, సిస్టర్ శివలక్ష్మి %జీజదూవీ ఐఅతీవష్శీతీ% యేసుక్రీస్తు సంఘం, సదాశివపేట





# జాతీయ మెగా లోక్-అదాలత్ ను విజయవంతం చేయాలి.

రాజీపడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో ఇరు వర్గాలు రాజీ కుదుర్చుకునేల చూడాలి.

సైబర్ నేరాలలో హెూల్డ్ చేయబడిన డబ్బు తిరిగి బాధితులకు అందే విధంగా చూడాలి.

అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరితగతిన చేదించాలి.

డియో కాన్ఫరెన్స్ ద్వారా యస్.హెచ్.ఓ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ శ్రీ. చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈ రోజు జిల్లా పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్ గారు మాట్లాడుతూ.. ఈ నెల తేది: 01 నుండి 14 డిసెంబర్ 2024 వరకు జరుగుతున్న జాతీయ మెగా లోక్-అదాలత్ ను పురస్కరించుకొని, జిల్లా వ్యాప్తంగా నమోదైన, రాజీ పడటానికి అవకాశం ఉన్నటువంటి, అన్ని కేసులలో ఇరు వర్గాలు రాజీ పడేలా వారికి గైడ్ చేయాలని యస్.హెచ్.ఓ లకు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు సంబంధించి బాధితులు కోల్పోయిన/ హెూల్డ్ చేయబడిన డబ్బు తిరిగి బాధితులకు చేరే విధంగా సంబంధిత బ్యాంక్ అధికారులకు కోర్టు ద్వారా ఉత్తర్వులు అందించాలని సూచించారు.అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్షణికావేశంలో చేసే తప్పులను సరిదిద్దుకోవాడానికి లోక్-అదాలత్ అనేది ఒక మంచి అవకాశం అని, అనవసర గొడవలకు పోయి జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకూడదని అన్నారు. రాజీ కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్ని కేసులల్లో ఇరు వర్గాలు రాజీ పడవలసిందిగా సూచించారు.ఈ కాన్ఫరెన్స్ నందు అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, %ఐ4జ% డియస్పి వేణుగోపాల్ రెడ్డి, %ఐ4జ% ఇన్స్పెక్టర్ రవి, యస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, కోర్టు లైజనింగ్ అధికారి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.







# విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**కొడిమ్యాల:డిసెంబర్10(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం ఆర్ బి ఎస్ కే కార్యక్రమంలోభాగంగా వైద్య బృందం మంగళవారం ఉచిత కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు . జాతీయ అందత్వా నివారణ కార్యక్రమంలో భాగంగా హాజరైన ప్రతి ఒక్క విద్యార్థికి కంటికి సంబంధించినపరీక్షలు నిర్వహించారు.దృష్టి లోపం ఉన్న 21విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందనీ వైద్య బృందం తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది డాక్టర్ మహేష్,డా . సుష్మ,నేత్రాధికారి తిరుపతి ఫార్మసిస్ట్ ప్రియ, ఏ ఎన్ ఎం సరిత ఉపాధ్యాయులు వెంకటరమణ , రాజేశం,విజయకుమార్, మల్లేశం, సత్యానందం తదితరులు పాల్గొన్నారు.






# దత్త జయంతికి ముస్తాబవుతున్న మాణిక్య ప్రభు దేవాలయం..

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

పెద్ద శంకరంపేట కేంద్రంలోని మణిక్య ప్రభువు మందిరం దత్త జయంతి ఉత్సవాలకు ముస్తాబవుతుంది.. ఈనెల 14 నుండి ప్రారంభం కానున్న దత్త జయంతి ఉత్సవాలకు ఆలయ కమిటీ ద్వారా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. దత్త జయంతి సందర్భంగా ఈ నెల 14 శనివారం రోజు ఉదయం ఆరు గంటలకు స్వామివారికి అభిషేకాలు తొమ్మిది గంటలకు యజ్ఞము మధ్యాహ్నం 12 గంటలకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలో దీపారాధన తో పాటుగా 15వ తేదీ ఆదివారం నాడు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం శ్రీ దత్తాత్రేయుల స్వామి శావ ఊరేగింపు సాయంత్రం 6 గంటలకు పెద్ద శంకరంపేట పురవీధుల గుండా జరుగునని ఆలయ కమిటీ బాధ్యులు తెలిపారు...





# గ్రామపంచాయతీ ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం.

**జిల్లాలో నూతనంగా 11 గ్రామ పంచాయతీల ఏర్పాటు.**

**పంచాయతీల సంఖ్య 658 . కు పెంపు.**

**ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి.**

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి డిసెంబర్ 10:రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 650 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు ప్రతినిధులతో మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ క్రాంతి వల్లూరు సమావేశం నిర్వహించారు. ఒక పోలింగ్ కేంద్రాల్లో 650 మంది ఓటర్ల కంటే అధికంగా ఉంటే మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో నాలుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ప్రస్తుతం 647 గ్రామ పంచాయతీలు ఉండగా నూతనంగా ఏర్పాటైన మరో 11 గ్రామపంచాయతీ కలుపుకొని మొత్తం 658 గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే భవనాలు, ప్రభుత్వ భవనాలు ఉండేలా చూడాలని , ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేకుంటే ప్రైవేట్ భవనాలలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటరుకు రెండు కిలోమీటర్లు లోపు పోలింగ్ కేంద్రం ఉండేలా చూడాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం సిద్ధం చేసిన ముసాయిదా దా పోలింగ్ స్టేషన్ లో జాబితా ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే ఈ నెల 12వ తేదీ తెలియజేయాలని జిల్లా కలెక్టర్, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముసాయిదా పోలింగ్ స్టేషన్ల జాబితా రూపొందించిన ఈ నెల 7వ తేదీన జిల్లాలోని అన్ని మండలాలను గ్రామపంచాయతీలో ముసాయిధి జాబితా ప్రచురించినట్లు



తెలిపారు. జిల్లాలో మొత్తం గ్రామపంచాయతీలు 658 మొత్తం వార్డు లు.5718.కుగాను.5732 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం పురుష ఓటర్లు42362, స్త్రీ ఓటర్లు 427739, ఇతరులు 52 మంది మొత్తం ఓటర్ లు 851420 మంది తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ముసైదా ఓటర్ జాబితా రూపొందించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 12వ తేదీన అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ఆయా మండలాల కు చెందిన రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవోలు నిర్వహించే సమావేశం లో అభ్యంతరాలు స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను 13వ తేదీ పరిష్కరించనున్న జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం అనంతరం 17వ తేదీన అన్ని మండలాలు గ్రామపంచాయతీలలో తుది జాబితా ప్రచురించనున్న తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,డి పి ఓ సాయిబాబా ,కమ్యూనిస్ట్ పార్టీ ఇండియా ( %మ్ఖితీఇఅర% ) అహ్మద్ మాణిక్ , ఇండియా నేషనల్ కాంగ్రెస్ షేక్ తాహెర్ పాషా , మహమ్మద్ యాకుబ్ ఆలీ %ూశ్రీశ్రీ అఅఝఱ మ్ఖియఅశ్రీఅం – జు ొవష్ట్రుఎబశ్రీ వీబంశ్రీఅఎవవఅ% , మల్లిఖార్జున్ భారత రాష్ట్ర సమితి , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హాకీ పోటీలో సత్తా చాటిన హుజురాబాద్ క్రీడాకారిని

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్10**

జాతీయస్థాయి హాకీ పోటీల్లో సత్తా చాటిన హుజురాబాద్ క్రీడాకారిని .68వ జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ హాకీ టోర్నమెంట్. మధ్యప్రదేశ్ లోని మండోసర్ లో నిర్వహిస్తున్నారు.మంగళవారం ఉదయం జరిగిన మ్యాచ్లో ఢిల్లీపై తెలంగాణ హాకీ జట్టు 2-0 తో విజయం సాధించింది. ఈ విజయంలో హుజురాబాద్ ప్రాంతానికి చెందిన హాకీ క్రీడా కారిని నిమ్మటూరి మిధున, వర్షిత చెరిఒకగోలు చేసి తెలంగాణ విజయం లో కీలక పాత్ర పోషించినట్లు కోచ్ వేముల రవికుమార్ మేనేజర్ శ్రీనివాసులుతెలిపారు. తెలంగాణ జట్టు ఢిల్లీపై విజయం సాధించడంతో.హుజురాబాద్ హాకీ క్లబ్ శాశ్వత అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, కరీంనగర్ జిల్లా హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, సెక్రటరీ ఉమామహేశ్వర్, క్లబ్ ఉపాధ్యక్షుడుభూసారపు శంకర్, సీనియర్ క్రీడాకారులు జీ సమ్మయ్య , హుజురాబాద్ హాకీ కోచ్ తిరునాహరి శ్రీనివాస్,బండ రఘు, కె బిక్షపతి, సాదుల శ్యాం కుమార్, రమేష్, తిరుపతి, రాజేష్, సాయి కృష్ణ, ఎం విక్రం, శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



## బీఆర్ఎస్ పిలుపు మేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 10:**

బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ పిలుపుమేరకు హత్నూర మండలంలోని దౌల్తాబాద్ చౌరస్తాలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతం తో ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి మంగళవారం అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి ఎందరో ఆత్మబలిదానాలను చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ప్రాణ త్యాగాన్ని లెక్కచేయకుండా ఆమరణ దీక్ష చేస్తే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తలొగ్గి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం కాకుండా కాంగ్రెస్ తల్లి విగ్రహం పెట్టడం ఏంటని ఆమె ప్రశ్నించారు. ఆ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని రాజీవ్ గాంధీ విగ్రహాలను తొలగిస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దేవేందర్ రెడ్డి, చంద్ర గౌడ్, నయీం ఉద్దీన్, శివ శంకర్ రావు జగదీష్ ,అమర్ సింగ్,రమేష్ గౌడ్ , బాబ్యానాయక్ , సంతోష్ రమణ గౌడ్ ,శేకర్, రామా గౌడ్ , మాజీ ఎంపీపీలు వావిలాల నర్సింలు , రాజు , హరి కృష్ణ, మజుల కాశీనాథ్ , అమర్ సింగ్ , సూరారం నర్సింలు , ఆగమయ్య, షేక్హుస్సేన్,శ్రీకాంత్ ,వీరేందర్ ,తాజా మాజీ సర్పంచ్ లు జితేందర్ రెడ్డి ,సేనాపతి, రవి కుమార్ , శ్రీశైలం, సామ్యా నాయక్ , ప్రవీణ్ కుమార్ ,శ్రీనివాస్రెడ్డి ,కిషోర్ ,ప్రతాప్ గౌడ్ ,నియోజకవర్గ మండల స్థాయి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల ఆరోగ్య సంబంధిత సమస్యలపై యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.

**స్త్రీ శక్తి అన్ని రంగాలలో రాణిస్తున్న తరుణంలో తమ ఆరోగ్య సమస్యలపై కూడా దృష్టి సారించాలి.**

**జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్**

**సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈ రోజు తేది:10.12.2024 నాడు యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పోలీసు మహిళా అధికారులు, సిబ్బందికి మహిళల ఆరోగ్య సంబంధిత సమస్యలపై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. మహిళా శక్తి అన్ని రంగాలలో మగ వారితో సమానంగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ, కుటుంబ పరిస్థితుల రిత్యా పని ఒత్తిడికి లోనవుతూ.. మానసికంగా, శారీరకంగా వివిధ రకాల ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడం జరుగుందని అన్నారు. ఇంట్లో మహిళా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని మహిళలు తమ ఆరోగ్య విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యశోద హాస్పిటల్స్ డా..అనూష రావ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీ సమస్యలను డాక్టర్ తో షేర్ చేస్తూ.. డాక్టర్ చెప్పిన సలహాలు సూచనలు పాటించాలని అన్నారు. అనంతరం డా..అనూష రావ్ గారు మాట్లాడుతూ.. పోలీసు శాఖ అంటేనే 24ణ7 విధులు నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని, అయినప్పటికీ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యం అని గుర్తు చేస్తూ.. ఒత్తిడిని అదిగమించడానికి యోగా, వ్యాయామం, వంటివి చేయాలని అన్నారు. మనం పని చేస్తున్న ప్రాంతంలోని సహోద్యోగులతో సత్:సంబంధాలను కొనసాగించడం వలన ఆహ్లాదకర వాతావరణంలో విధులు నిర్వహించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ డా.. అనూష రావ్, అదనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, పోలీసు డాక్టర్ జ్యోతి, జిల్లా పోలీసు శాఖకు చెందిన మహిళా అధికారులు, సిబ్బంది మరియు సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## అంత రాష్ట్ర నేరాలకు పాల్పడే దొంగ అరెస్ట్.

**చోరీ కేసును ఛేదించి, నిందింతుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు.**

**నిందితుడి నుండి 16 గ్రాముల బంగారు గొలుసు , 4 గ్రాముల ఉంగరము, సాంసంగ్ ఎల్ఈ డి టి వి తో పాటు 46 గ్రాముల వెండి ఆభరణాలు స్వాధీనం.**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 10**

కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన ఉప్పుగుండ్ల మురళీకృష్ణ తల్లి అయిన కరీంనగర్ కట్టరాంపూర్ శాతవాహన కాలనీ లో నివాసం ఉంటుందని , గత నెల 23 వ తేదీన ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లిందని రెండు రోజుల అనంతరం తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉందని , లోపలికి వెళ్లి చూడగా ఇంట్లోని టీవీ తో పాటు బీరువా సైతం పగలగొట్టబడి అందులో గల 20 గ్రాముల బంగారు ఆభరణాలు , 46 గ్రాముల వెండి ఆభరణాలు అపహరణకు గురైనవనీ, గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు గుర్తించి, వెంటనే కరీంనగర్ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశామని, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెంటనే స్పదించిన కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిళ్ళ కోటేశ్వర్ కేసు నమోదు చేసి, తన సిబ్బందిని అప్రమత్తం చేసి విచారణ ప్రారంభించారు. నిందితుడిని పట్టుకునేందుకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.నిందితుడి కోసం గాలిస్తుండగా మంగళవారంనాడు స్థానిక గౌతమి నగర్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా ఒక వ్యక్తి ఉన్నాడని, అదుపులోకి తీసుకొని విచారించగా ఆంధ్రప్రదేశ్ లోని తూర్పుగోదావరి జిల్లా, మండపేట మండలం, చెరువు గట్టు గ్రామానికి చెందిన కందుల సత్యనారాయణ ,సత్తిబాబు (50) గా తేలిందని అట్టి దొంగతనానికి పాల్పడ్డది తానే అని నిందితుడు ఒప్పుకోగా వెంటనే అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు. రిమాండ్ విధించగా జైలుకు తరలించామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బిళ్ళ కోటేశ్వర్ తెలిపారు. ఈ కేసులో నిందితుడైన కందుల సత్యనారాయణ ఏ సత్తిబాబు 50 గతంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ లో దాదాపు 20 కి పైగా కేసులు నమోదు కాబడినవని జైలు శిక్ష సైతం అనుభవించాడని తెలిపారు.



## ఆర్ కృష్ణయ్యకు శుభాకాంక్షలు తెలిపిన తాండూర్ నేతలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 10 తెలుగు వెలుగు :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి, భారతీయ జనతా పార్టీ రాజ్యసభ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ అమరావతిలో నామినేషన్ దాఖలు చేసిన ఆర్ కృష్ణయ్యకు తాండూర్ నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ అనునిత్యం దశబ్దాలుగా విద్యార్థి దశ నుండి మొదలుకొని ప్రతి రంగంలో బీసీల ప్రాబల్యం మెరుగుపడేలా సమాజంలో బడుగు బలహీన వర్గాల గొంతుకై వినిపిస్తున్న ఆర్ కృష్ణయ్యకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు, భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్ మాట్లాడుతూ... బడుగుల ప్రతినిధి ఆర్ కృష్ణయ్యకు భారతీయ జనతా పార్టీ రాజ్యసభ సభ్యులుగా నామినేటెడ్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బడుగు బలహీన వెనుకబడిన తరగతుల ప్రతినిధి ఆర్ కృష్ణయ్య తన జాతుల ప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేశారని అలాంటి ఉన్నతమైన మార్గాన్ని ఎంచుకున్న వారికి భారతీయ జనతా పార్టీలోకి స్వాగతిస్తూ వారికి హృదయపూర్వక మైన శుభాకాంక్షలు తెలుపుతూ సమాజ హితం కోరి సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుంటూ బిజెపి పార్టీ ప్రఖ్యాతిని ఎప్పటికప్పుడు పెంచుతున్న ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి కేంద్ర నాయకత్వానికి, తెలుగు రాష్ట్రల నాయకత్వాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో గుజ్జ కృష్ణ, ఉదయ్ కుమార్ నేతకాని తదితరులు పాల్గొన్నారు.



## చిట్కుల్లో ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి నీలం మధు ముదిరాజ్

**పోరాటయోధుడు పండుగ సాయన్న.**

**భూస్వాములకు రజాకర్లకు వ్యతిరేకంగా చేసిన పోరాటం మరువలేనిది..**

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరువు 2024 డిసెంబర్ 10**

ఆయన స్ఫూర్తి భావితరాలకు ఆదర్శం...నిజాం రజాకర్లకు భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజల కడుపు నింపిన పోరాటయోధుడు పండగ సాయన్న అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.పండగ సాయన్న వర్ధంతి పురస్కరించుకొని చిట్కుల్లోని మత్స్యభవనంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఈ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు. ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగు పెడితే వారి కడుపు నింపి పండగ వాతావరణాన్ని తెచ్చుకొచ్చిన ఘనత వల్లే సాయన్న కు పండగ సాయన్న అని పేరు వచ్చిందన్నారు.ముదిరాజ్ కులంలో పుట్టిన ఈ మహనీయుడు బందూక్ ఎత్తి రజాకర్ల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి బహుజనులకు అండగా నిలవాదని గుర్తు చేశారు.అలాంటి మహావీరుడు స్ఫూర్తితో భవిష్యత్తు తరాలు పోరాటాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.



## బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సాయి భోజన్ మరియు పండ్ల పంపిణీ

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 10 మంచిర్యాల జిల్లా**

బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో కీ"శే" జంగపల్లి సాయి స్నేహిత జ్ఞాపకార్థం దాతలు పదవతరగతి యువసంఘటన స్కూల్ స్నేహితుల సహకారంతో గర్భిణులకు బాలింతలకు, దయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం మరియు బాలింతలకు అరటిపండ్లు పంపిణీ చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రివిద్య, త్రివిద్య, ట్రాంపార్డ్లను తెలిపారు ఈ సేవా కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజర్ బొడ్డు నరేష్, సభ్యులు జేరిపోతుల చంద్రశేకర్ సేవకులు ఈగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి,కాడపాక మహేందర్, ఎన్ డి షాహిన్, ఎస్.కె పర్వీన్, మిత్రదాతలు మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.





# బిఆర్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ముసుగులు తొలగించండి

**మహనీయుల విగ్రహాలపై ఉన్న ముసుగులు తొలగించాలని తిమ్మాపూర్ మండల జేఏసీ నాయకుల డిమాండ్....**

**బిబిఎమ్మార్వో కు, జిల్లా కలెక్టర్ కు వినతి ....**

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 10**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు గత రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్ రాం విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులను వెంటనే తొలగించాలని తిమ్మాపూర్ మండల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు .ఈ మేరకు తిమ్మాపూర్ మండల ఎమ్మార్వోకు,ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు తిమ్మాపూర్ జేఏసి నాయకులు పిర్యాదు చేసారు.గత రెండేళ్ల క్రితం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆవిష్కరించకుండా ముసుగులు వేసి ఉంచారని, దాదాపు రెండు సంవత్సరాలు గడిచిపోయిన ముసుగులు తొలగించని పరిస్థితి ఫిర్యాదులో పేర్కొన్నారు.అధికారులు,ప్రజాప్రతినిధుల మధ్య ఏర్పడిన కొన్ని అనివార్య కారణాల వల్ల వచ్చిన సమాచారం లోపం తో మహనీయుల విగ్రహాలు ఆవిష్కరణ కు నోచుకోవడం లేదని పిర్యాదు లో పేర్కొన్నారు. ఇట్టి విషయం పై గత ప్రభుత్వంలో ఉన్న మంత్రి,ఎమ్మెల్యే,సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికి ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు.మహనీయుల విగ్రహాలను నెలకొల్పినప్పటికి వాటిని ఆవిష్కరించకుండా సంబంధిత అధికారులు ఒక విధంగా ప్రజాస్వామ్య వాదుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.ఆవిష్కరణకు నోచుకోకుండా ఉండటం తో ముసుగులను తొలగించాలని నిరసనలు చేస్తే, నిరసనకారులను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని , బందోబస్తు పెట్టి మరి ముసుగులు తొలగించకుండా చేస్తున్నారన్నారు.దేశ ప్రజలందరూ తమ ఆరాధ్య దైవంగా భావించే డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ,బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకున్న ముసుగులను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు కోరారు. ఇట్టి కార్యక్రమంలో జేఏసి కన్వీనర్ లు మాతంగి శంకర్, దుండ్ర రాజయ్య,బోయిని తిరుపతి,వంతడుపుల సంపత్, అంబాల సతీష్, పార్నాంది జలపతి, తీన్మార్ మల్లన్న కమిటీ సభ్యులు అఖిల్



# ఘనంగా ప్రారంభమైన కొడిమ్యాల మండల స్థాయి సీఎం కప్ పోటీలు - 2024.

**కొడిమ్యాల:డిసెంబర్10 (తెలుగు వెలుగు).**

మండల స్థాయి సీఎం కప్ 2024 పోటీలను తాసిల్దార్ రమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.మంగళవారం కొడిమ్యాల మండల కేంద్రంలోని కొడిమ్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ఆవరణలో ఉదయం 11 గంటలకు కొడిమ్యాల మండల స్థాయి సీఎం కప్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.జూనియర్స్ బాలుర విభాగంలో వాలీబాల్ సీనియర్స్ పురుషుల విభాగంలో కబడ్డీ కోకో క్రీడాంశాలలో పోటీలు నిర్వహించినట్లు ఎంపీడీవో స్వరూప,ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు.వాలీబాల్ పోటీలకు కొడిమ్యాల,తిమ్మాయిపల్లె, పూడూరు,హిమ్మత్రావుపేట,తిప్పాయపల్లి, నాచుపల్లి దమ్మాయిపేట, నమిలికొండ,తిరుమలపూర్ గ్రామాల జట్లు పాల్గొన్నాయి.కోకో పోటీలలో కొడిమ్యాల,నాచుపల్లి దమ్మాయిపేట,తిరుమలపూర్ తిమ్మాయి పల్లె ,తిమ్మాయి పల్లె గ్రామాల జట్లు పాల్గొన్నాయి. కాబట్టి పోటీలకు కొడిమ్యాల గంగారం తండా,దమ్మయపేట తిప్పాయపల్లె తిరుమలపూర్ తిమ్మాయి పల్లె సూరంపేట గ్రామ జట్లు హాజరయ్యాయి.అంతకు ముందు కొడిమ్యాల మండల స్థాయి సీఎం కప్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని క్రీడాకారులు పల్లె నుండి ప్రపంచ స్థాయిలో రాణించేందుకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొడిమ్యాల మండల స్థాయిలో పాల్గొంటున్న వివిధ గ్రామాల జట్లను వీరు అభినందించారు పోటీలలో గెలుపు ఓటములను సమానంగా తీసుకొని భవిష్యత్తులో రాణించాలని వారు కోరారు .అనంతరం వాలీబాల్ కబడ్డీ కోకో క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించి క్రీడా పోటీలను తహసిల్దార్ రమేష్, ఏఎంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డిలు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప మాట్లాడుతూ క్రీడా పోటీల్లో గెలుపొందిన జట్లకు ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి బహుమతులు అందిస్తున్నందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమేష్,ఏంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,ఎంపీడీవో స్వరూప,ఎంఈవో అయిత శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయురాలు ఆచి విజయేంద్ర ,ఎస్జీఎఫ్ కార్యదర్శి బూట్ల రాజ మల్లయ్య, కొడిమ్యాల గ్రామ కార్యదర్శి వంశీ వర్ధన్, సీనియర్ ప్లేయర్లు కృష్ణంరాజు,పోచమల్లు,శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్లు బీరయ్య,శివకృష్ణ, అనుప రెడ్డి,ప్రదీప్ ఉపాధ్యాయులు మన్మథ రెడ్డి ,గాలేటి తిరుపతిరెడ్డి, అంజయ్య ,విమల,రమాదేవి, విజయలక్ష్మి తదితరులతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు. ఏవిజేతల వివరాలు.....సీనియర్ పురుషుల కోకో విభాగంలో కొడిమ్యాల జట్టు ప్రథమ స్థానం, దమ్మాయిపేట జట్టు ద్వితీయ స్థానం సాధించారు. పురుషుల కబడ్డీ విభాగంలో సూరంపేట గ్రామ జట్టు ప్రథమ స్థానం,గంగారం తండా ద్వితీయ స్థానం సాధించారు. వాలీబాల్ జూనియర్ బాలుర విభాగంలో హిమాయత్రావుపేట ప్రథమ, నమిలికొండ ద్వితీయ స్థానాలు సాధించారు.








# పేదింటి పెళ్ళికి మండల కాంగ్రెస్ నాయకుల చేయూత

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 10**

మంచిర్యాల జిల్లా తాండూర్ గ్రామపంచాయతీలోని వాల్మీకి నగర్ కు చెందిన. జమ్మిశెట్టి మల్లేష్ ఎల్లారం దంపతుల, రెండవ కూతురు పెళ్లికి. క్వింటలు సన్న బియ్యం, రూ. 5116, రూపాయలు. అందజేయడం జరిగినది. దాతలు, మండల అధ్యక్షులు ఎండి ఈసా, మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డా శంకర్, యూత్ కాంగ్రెస్ మండల్ ప్రెసిడెంట్ పెట్టం విష్ణుకళ్యాణ్ , అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మంతెన శివ, నాయకులు ముస్కా సాగర్ మాజీ వార్డ్ మెంబెర్ సింగరావ్ రఘు పిట్ట వేణు, సింగారావు శ్రీధర్, మాతకుల రాజేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గృహింస కేసులో(1) సంవత్సరాల జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా

**తాండూర్ ఎస్ ఐ డి .కిరణ్ కుమార్ వెల్లడి**

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 10**




రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేది 08-02-2016 రోజున పిర్యాధి/ చిలుక జ్యోతి వైఫ్ అఫ్ ఎం తిరుపతి నివాసం ఐబి తాండూరు నకు 2009లో కాగజ్నగర్ గ్రామానికి చెందిన చిలుక తిరుపతి తో కుల పెద్దల సమక్షంలో వివాహం జరిగింది ఇటివివాహంలో 1 1/2 కులాల బంగారం మరియు నాలుగు లక్షల రూపాయలు మరియు గృహ ఉపయోగపరికరాల ను కట్నంగా ఇచ్చినారు.అదనపు కట్నం గురించి భర్త తిరుపతి మరియు అత్తమ్మ వీరమ్మ ఆడపడుచు లు వజ్రమ్మ భాగ్యలక్ష్మి లు కలిసి అదనపు కట్నం గురించి శారీరకంగా మరియు మానసికంగా ఫిర్యాదుని హింసించేవారు మరియు మీరు పెట్టే బాధలకు తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది చావడానికి గొలిలు కూడా వేసుకున్నది పలుసార్లు పంచాయతీ నిర్వహించిన వీరిలో ఎటువంటి మార్పు రాలేదు వీరి బాధ భరించలేక తాండూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్ హెచ్ ఓ కే అశోక్ కుమార్ ఎస్ ఐ పోలీస్ నమోదు చేసి సమగ్ర విచారణ జరిపగా , నేరస్తులు అగు చిలుక తిరుపతి, చిలుక వీరమ్మ, పరీష వజ్రమ్మ మరియు చిలుక భాగ్యలక్ష్మి లపై ఎస్సై చార్జ్ షీట్ ఫైల్ చేయగా ఇట్టి కేసులో ప్రస్తుత ఎస్ ఎస్ ఓ డి కిరణ్ కుమార్ కోర్ట్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పి సి 503 కోర్టు సాక్షులను పి.పి ముందు ప్రవేశ పెట్టగా కె అజయ్ కుమార్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసక్యూటర్లి ప్రధాన సాక్షుల తరుపున వాదించగా బెల్లంపల్లి జె ఎఫ్ సి ఎం మేజిస్ట్రేట్ జె ముకేశ్ సాక్షులని విచారించగా నిందుతుని పై నేరము రుజువు కావడం తో నిందుతుడు చిలుక తిరుపతి కి (1) సంవత్సరాల సాధారణ జైలు శిక్ష విధించడం జరిగింది మరియు 1000 రూపాయల జరిమానా విధించారు అని డి.కిరణ్ కుమార్ ఎస్సై తాండూర్ ప్రకటనలో తెలిపారు

# ఘనంగా పోలేరమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథులుగా హాజరైన బిఆర్ఎస్ నేత గోవర్ధన్ రెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిధి పటాన్చెరువు 2024 డిసెంబర్ 10.**

20వేల రూపాయల విరాళాన్ని అందజేసిన మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి

ఘనంగా పోలేరమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు.. గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీ పోలేరమ్మ తల్లి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆలయ నిర్వహకులు గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను హొమలను నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి వార్షికోత్సవ వేడుకలకు తనవంతుగా 20 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. అనంతరం వారిని ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నక్క వెంకటేష్ గౌడ్, బాల్రెడ్డి శ్రీకాంత్ రెడ్డి విశాల్ గౌడ్, రాము పంతులు ఆకుల సత్యనారాయణ, వాసుదేవ రెడ్డి చెన్నంశెట్టి సూర్యనారాయణ మహిపాల్ రెడ్డి డాక్టర్ వెంకటేష్ ఆలయ నిర్వహకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ తల్లికి బిఆర్ఎస్ నాయకుల పాలాభిషేకం

**తెలుగు వెలుగు ఆదిలాబాద్ బ్యూరో డిసెంబర్ 10 మంచిర్యాల జిల్లా**

బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశాల మేరకు స్థానిక పాత బస్టాండ్ లోని ఉన్న తెలంగాణ తల్లి విగ్రహన్ని కి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ పట్టణ అధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ నిన్న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ తల్లి విగ్రహం అచ్చం కాంగ్రెస్ పార్టీ విగ్రహం లా ఉందని ఇలాంటి రాజకీయం ఎన్నడూ చూడలేదని అన్నారు,అలాగే దుర్గం చిన్నయ్య ఎమ్మెల్యేగా ఉన్న గత పది సంవత్సరాలు అభివృద్ధి గురించి వివరించారు, ఇప్పుడున్న ఎమ్మెల్యే కాని నాయకులు కాని బెల్లంపల్లి ని ఇంకా అభివృద్ధి చేయాలి కానీ అనవసరమైన మాటలకు పోవద్దని హెచ్చరించారు, వారితోపాటు మున్సిపల్ ఆప్షన్ మెంబర్ వాజిద్ ఎంపీపీ సుభాష్ రావు ,మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అలీ ,టౌన్ యూత్ ప్రెసిడెంట్ సబ్బాని అరుణ్ మాజీ కౌన్సిలర్లు కాంపల్లి రాజాం బైరం రాజేందర్ లింగంపల్లి రాములు బెల్లంపల్లి బిఆర్ఎస్ వార్డు ప్రెసిడెంట్లు ఆసాది మధుగారు,మద్దెల గోపి ,పైడిమల్ల చంద్రశేఖర్ టౌన్ మైనార్టీ నాయకులు సాజీద్ , ఖలీల్ బెల్లంపల్లి సీనియర్ బిఆర్ఎస్ నాయకులు గోగర్ల సత్యనారాయణ ,గేట్ శీను ,చరణ్ మహేష్ ,సురేష్ అలాగే మండల నాయకులతోపాటు నాయకులు అఖిల్,సన్నీ, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ తల్లి వద్దు. తెలంగాణ తల్లి ముద్దు.

**చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్.**

**.నమిలికొండ 'లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం.**

**కొడిమ్యాల:డిసెంబర్10(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండలంలోని నమిలికొండ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం రోజున బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో చొప్పదండి తాజా మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ పాలాభిషేకం చేశారు.అనంతరం రవిశంకర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలోనే కెసిఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భరతమాత ఏ విధంగా భారతదేశానికి ఉందో అలాగే తెలంగాణకు కూడా తెలంగాణ తల్లి ఉండాలని కవులు,కళాకారులు, మేధావులతో మేథో మధనం చేసి తెలంగాణ ప్రజల బతుకులో భాగమైన బతుకమ్మ ను,అనేక రకాల అంశాలను జోడించి తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకున్నాం.ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి కేసిఆర్ ఆనవాళ్లను లేకుండా చేయాలనే దుర్మార్గపు ఆలోచన చేసి తెలంగాణ తల్లి స్థానంలో కాంగ్రెస్ తల్లి గా ఏర్పాటుచేసి మన బతుకులు భాగమైన బతుకమ్మను తొలగించి ఇలా చేయడం సరికాదన్నారు,కెసిఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నాడు. కెసిఆర్ ను తెలంగాణను వేరువేరుగా చూడలేమన్నారు.కాంగ్రెస్ తల్లి వద్దు తెలంగాణ తల్లి ముద్దు అని.జై తెలంగాణ జై కేసీఆర్ అని నాయకులు కార్యకర్తలు నినాదాలతో హోరెత్తించారు.ఈ కార్యక్రమంలో కొడిమ్యాల బారాస మండల అధ్యక్షుడు పులి వెంకటేష్ గౌడ్,కొండగట్టు దేవస్థానం తాజా మాజీ డైరెక్టర్ ఒల్లాల లింగాగౌడ్,నాయకులు మల్యాల నరేష్,చింతపండు ఆదయ్య,మల్యాల లింగయ్య,పరదేశి, కొత్తూరి, స్వామి,అంజన్ కుమార్,చాంద్ పాషా,ప్యాట అంజి,రోడ్డ శరత్, మొగిలిపాలెం రమేష్,స్రవంతి, రాచకొండ చందు,అఖిల్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోరాట యోధుడు పండుగ సాయన్న

**తెలుగు వెలుగు పెబ్బేరు**

పండగ సాయన్న వర్ధంతి పురస్కరించుకొని వైశాఖపూర్ మత్స్య భవనంలో ఆ మహనీయుడు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా చెన్నకేశవులు మాట్లాడుతూ పేద ప్రజలు ఆకలితో అలమటించకూడదని భూస్వాముల నుంచి ఆహార ధాన్యాలు దోచి పేద ప్రజల కడుపు నింపిన మహనీయుడని కొనియాడారు.ఆకలితో అల్లాడుతున్న గ్రామాలలో పండగ సాయన్న అడుగుపెడితే వారి కడుపు నింపి పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఘనత వల్లే సాయన్నకు పండగ సాయన్న అని పేరు వచ్చిందన్నారు ఈ మహనీయుడు రజకారుల అన్యాయాలను ఎదిరించి ఎదురొడ్డి బహుజనులకు అండగా నిలిచాడని అలాంటి మహవీరుడు స్ఫూర్తితో భవిష్యత్తు తరాలు పోరాటాన్ని అలవాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిన్న కృష్ణయ్య,పెద్ద ఉషాను, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట తిరుపతయ్య.మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు సంద చెన్నయ్య..సంద బుచ్చన్న,గువ్వల రాముడు,సండూర్ కిరణ్, మందడి బాలయ్య, పెద్ద కృష్ణయ్య, సందఈశ్వరు.సండూర్, చిన్నమన్యం,మందడి చంద్రన్న రామచంద్రి,కొల్లంపుట్ట, సాయిలుతదితరులు పాల్గొన్నారు...





# గ్రూప్ 2 పరీక్షలకు కావలసిన ఏర్పాట్లు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**డిసెంబర్ 10 తెలుగు వెలుగు :**



గ్రూప్-2 పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో డిసెంబర్ 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెండెంట్ లు, రూట్ ఆఫీసర్స్, ఇన్విజిలేటర్ లతో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు నిర్వహించేందుకు 30 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వికారాబాద్ రీజినల్ పరిదిలో 19, తాండూర్ రీజినల్ లో %శ్రీ%1 పరీక్ష కేంద్రాలలో మొత్తం 10381 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. వికారాబాద్ మండలంలో 14 పరీక్ష కేంద్రాలు, పూడూరు మండలం 1, పరిగి మండలం 4 పరీక్ష కేంద్రాల్లో అదేవిధంగా తాండూర్ మండలంలో 11 పరీక్ష కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.పరీక్షల నిర్వహణకు సంబంధించి ఇన్విజిలేటర్ లు, శాఖపరమైన అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పత్రాలను తీసుకువెళ్లేందుకు బందోబస్తు, ఎస్కార్ట్ తో తీసుకెళ్లేందుకు ఏర్పాట్లను చే సుకోవాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విదించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.జిల్లా వ్యాప్తంగా (30) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, (10381) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు,డిసెంబర్ 16వ తారీకు ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం 5. 30 వరకునాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు,పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని,పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు,పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు,పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు,విద్యుత్ అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు,కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు,సమావేశం లో అదనపు ఎస్పీ టి వి. హనుమంత రావు, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్ డి ఓ వాసు చంద్ర, పబ్లిక్ సర్వీస్ రీజినల్ కోఆర్డినేటర్ లు నరేంద్ర కుమార్, అరవింద్ రెడ్డి, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నెమత్ హాలీ, తహసీల్దర్లు, గ్రూప్ 2, పరీక్షల ప్రత్యేక అధికారులు, చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్**

ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, రూ.18 వేల వేతనాన్ని పెంచాలని రాష్ట్ర కమిటీ ఛలో హైద్రాబాద్‌కు ఇచ్చిన పిలుపు మేరకు వెళ్ళకుండా పోలీసులు ఆశా కార్యకర్తలను మంగళవారం ముందస్తు అరెస్ట్‌లు చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చెసేందుకు వెళ్ళకుండా అక్రమంగా అరెస్ట్‌లు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. కరోనాలాంటి విపత్కర పరిస్థితులలో ఇంటింటికి తిరుగుతూ సేవలందించామని, నిత్యం సర్వేల పేరుతో శ్రమదోపిడికి గురవుతున్నామన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వకుండా ప్రభుత్వం అలసత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి తమకు నెలకు రూ.18 వేల వేతనాన్ని ఇవ్వాలని కోరారు.



# ఆరోగ్య సేవలను మరింత అందుబాటులోకి తేవడమే కాంగ్రెస్ లక్ష్యం.

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.

**కొడిమ్యాల:డిసెంబర్10(తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల ప్రజల ఎన్నో సంవత్సరాల కోరిక ప్రత్యేక అంబులెన్సు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో కొత్త అంబులెన్సు వాహనం కొడిమ్యాల ప్రజలకు అందుబాటులోకి మంగళవారం నుండి అందుబాటులోకి రానుంది. ప్రభుత్వం కేటాయించిన నూతన అంబులెన్సు వాహనాన్ని పూడూర్ ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని గతంలో ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే జగిత్యాల నుండి మల్యాల నుండి వచ్చేవరకు క్షతగాత్రులు ఎదురుచూసే పరిస్థితి ఉంటుండే అది దృష్టిలో ఉంచుకొని కొడిమ్యాల మండలానికి ప్రత్యేక అంబులెన్సు వాహనం అందుబాటులోకి తీసుకరావడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, ప్యాక్స్ ఛైర్మెన్ మెన్నేని రాజానర్సింగరావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి,పి సి సి సభ్యులు గోగురి మహిపాల్ రెడ్డి,మల్లిఖార్జున్ రెడ్డి,కడారి మల్లేశం,భూషణ్ రెడ్డి, పిడుగు ప్రభాకర్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి,ముత్యం శంకర్,అయిలయ్య,జితేందర్ రెడ్డి,జామల్పూరి రాజేందర్,అనుమడ్ల అజయ్,కవ్వం మధు, అబ్బిడి లక్ష్మారెడ్డి, మ్యాక రమేష్,మహేష్,వెంకట్ రెడ్డి, దుమాల నర్సయ్య, రాజమల్లు,శాదుల్లా సంతోష్,లడ్డు మరియు మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.






# రెండోసారి లెక్చరర్ ఉద్యోగం సాధించినా వారిని సన్మానించిన

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 10 తెలుగు వెలుగు న్యూస్**


వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన యువకుడు టీజీపీఎస్సీ బుధవారం విడుదల చేసిన జనరల్ జూనియర్ లెక్చరర్ ఫలితాలలో వనపర్తి మండలం చందాపూర్ గ్రామానికి చెందిన బాబు-అలివేలమ్మ దంపతుల కుమారుడు అనిల్ కుమార్ తెలుగు సబ్జెక్టులో గెజిటెడ్ లెక్చరర్ ఉద్యోగం సాధించారు. నాలుగు నెలల క్రితం వెలుబడిన గురుకుల ఫలితాల్లో ఎంపికై జూనియర్ లెక్చరర్ గా పెద్దమందడి ట్రైబల్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారు. అనిల్ కుమార్ టీఎస్ సెట్ యూజీసీ నెట్, జేఆర్ఎఫ్ లు సాధించిన సమకాలీన తెలంగాణ గజల్ ఒక పరిశీలన 2001-2020" అంశంపై ఉస్మానియా యూనివర్సిటీలో పి.హెచ్.డి చేస్తున్నారు. మరోసారి లెక్చరర్ గా ఉద్యోగ సాధించడం పట్ల అభినందించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల యూత్ అధ్యక్షులు చిట్యాల రాము ,మండల ఉపాధ్యక్షులు కురుమూర్తి, హేమంత్ ముదిరాజ్ సూర్యవంశం గిరి, గ్రామ ప్రెసిడెంట్ నాగరాజు దత్తాయపల్లి వెంకటేష్ జగత్ పల్లి వెంకటేష్ నరసింహ తవేరా శ్రీను తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# జిహెచ్ఎంసి, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గోకుల్ ప్లాట్స్ చౌరస్తా నుండి నెక్సస్ మాల్ వరకు తొలగింపు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని కె.పీ.హెచ్.బి. కాలనీ డివిజన్లోని పలు ప్రాంతాలలో ఫుట్ పాత్ లను ఆక్రమించు కొన్న షాపులను కూకట్పల్లి జిహెచ్ఎంసి అధికారులు మంగళవారం తొలగించారు.జిహెచ్ఎంసి, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ చౌరస్తా నుండి నెక్సస్ మాల్ వరకు తొలగింపు చేపట్టారు.అలాగే టెంపుల్ బస్ స్టాప్ నుండి బ్రాండ్ ఫ్యాక్టరీ వరకు ఫుట్ పాత్ లపై ఉన్న షాపులను జిహెచ్ఎంసి సిబ్బంది తొలగించారు.రోడ్లను ఆక్రమించుకొని చిరు వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులపై ఒక్కసారిగా జిహెచ్ఎంసి సిబ్బంది కూల్చివేతలకు ఉపక్రమించడంతో స్థానికుల నుండి వ్యతిరేకత ఎదురైంది. షాప్ లో ఉన్న సామాన్లను వెంటనే తొలగించాలని అధికారులు పదేపదే సూచనలు చేసిన వ్యాపారులు వినకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో జిహెచ్ఎంసి సిబ్బంది నిర్వాహకులు ఉండగానే షాపులను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలుచోట్ల వ్యాపారులు కూల్చివేతలు చేపడుతున్న సిబ్బందికి ఎదురు తిరిగారు. ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా ఒక్కసారిగా వచ్చి షాపులను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉండగానే కనీస సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేతలు చేపడుతున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.కనీసం సామాన్లు తీసుకునే సమయం ఇవ్వని కారణంగా ఎంతో నష్టపోయామని జిహెచ్ఎంసి అధికారుల పనితీరుపై మండిపడ్డారు. అహంకార ధోరణితోనే అధికారులు మా ఆస్తులను నష్టం చేస్తున్నార ఫణి ఆందోళన వ్యక్తం చేశారు.




# "మానకొండూర్"లో రూ.100 కోట్లతో కొత్త పనులు

## నిధుల మంజూరుకు మంత్రి కోమటిరెడ్డి హామీ

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 10)**

రోడ్లు,భవనాలశాఖ ద్వారా మానకొండూర్ నియోజకవర్గంలో వంద కోట్ల రూపాయలతో కొత్త పనులు చేపట్టనున్నట్టు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి తెలిపారు.మంగళవారం హైదరాబాద్ లో నియోజకవర్గంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులే కాకుండా కొత్త పనులకు నిధుల మంజూరు, పెండింగ్ పనుల పూర్తి చేయించాలని కోరుతూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆయన ఛాంబర్ లో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి వినతిపత్రం అందజేశారు.మానకొండూర్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు విడుదల చేయాలని, గతంలో మంజూరై పెండింగ్ లో ఉన్న పనులతోపాటు కొత్త పనులకు నిధులు మంజూరు చేయాలని డాక్టర్ కవ్వంపల్లి మంత్రిని కోరారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులు,అందుకు అవసరమైన నిధులు తదితర అంశాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుదీర్ఘంగా చర్చించారు.మానకొండూర్ నియోజకవర్గంలో గతంలో మంజూరైన పనులు చాలావరకు అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని, ఆ పనులను వెంటనే చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసి వాటిని పూర్తి చేసేలా చూడాలని ఆయన మంత్రిని కోరారు. మానకొండూర్ నియోజకవర్గంలో వర్షాకాలంలో కాజ్ వే లపై వరద నీరు ప్రవహించి చాలా గ్రామాలకు, మండలాలకు రాకపోకలు సాగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వర్షా కాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని హై లెవెల్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు.దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ మొదటి దశలో 100 కోట్ల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా పెండింగ్ పనులు పూర్తి చేసేలా అధికారులతో మాట్లాడుతానని మంత్రి కోమటిరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి హామీ ఇచ్చారు.మంత్రిని కలిసినప్పుడు ఎమ్మెల్యే వెంట ఇల్లంతకుంట మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరమణారెడ్డి కూడా ఉన్నారు.



# మూసాపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్ డివిజన్ మోతీనగర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ లతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఉద్యమం నుంచి పుట్టిన, ఉద్యమాన్ని నడిపించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాదని రేవంత్ రెడ్డి కొత్త విగ్రహాన్ని ప్రతిష్టించారని అన్నారు . తెలంగాణ ఉద్యమ ఆనవాళ్ళను ఉద్యమం మీద అవగాహన లేని రేవంత్ రెడ్డి చెరిపివేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తిరుపతి, తుకారాం, మనోజ్,రాజ్ కుమార్,ఉదయ్, జోసెఫ్,మాజీద్, వెంకటేశ్వర్లు, ఉదయ్, వెంకటేష్ గౌడ్,వెంకటేశ్వర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి , శ్రీనివాస్, ధర్మయ్య ,నర్సింహ గౌడ్,దినేష్,చలమా రెడ్డి,అశ్విన్ , అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి డిసెంబర్ 10 తెలుగు వెలుగు న్యూస్**

వనపర్తి పాత సూగూర్ గ్రామ ధాన్య కొనుగోలు కేంద్రాన్ని నిరంజన్ రెడ్డి గారు సందర్శించి రైతులతో మాట్లాడారు.రైతులు తమ ఆవేదనను మాజీ మంత్రి తో పంచుకున్నారు.ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదు అని అన్నారు. ధాన్యం తీసుకొచ్చి వారం అయిన కొనుగోలు చేయలేదని చూసి,చూసి దళారులకు అమ్మాల్సివస్తుందని అన్నారు.బోనస్, రుణ మాఫీ,రైతు భరోసా కు దిక్కులేదనీ మా తరుపున ప్రభుత్వంతో పోరాడాలని ప్రాదేయపడ్డారు.కె.సి.ఆర్ నాయకత్వంలో ప్రశాంతంగా అన్న మేము ఆశపడి కాంగ్రెస్ పార్టీనీ గెలిపించి నట్టేట మునిగామని ఆవేదన వెలిబుచ్చారు.పాత సుగుర్ బ్రిడ్జి, సి.సి.రోడ్లు గోదాములు మీరు నిర్మించి గ్రామ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. నిరంజన్ రెడ్డి నీ రైతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరుశురాం, మధు, దశరథ్, రాముడు, పులి, తదితరులు పాల్గొన్నారు.





# కూకట్పల్లి నియోజకవర్గంలో తెలంగాణ తల్లికి పాలతో పంచామృతాలతో అభిషేకం చేయండి...

## కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో బుధవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాలతో అభిషేకాలను చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ బతుకమ్మని ఆదరించి రాష్ట్రంలో పది సంవత్సరాలుగా కొలుచుకుంటున్న తెలంగాణ తల్లిని విగ్రహాన్ని తీసివేసి బతుకమ్మ లేని కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వానికి నిరసనగా బుధవారం ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రతి డివిజన్లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు పూలమాలలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.

# చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు

## ప్రభుత్వం స్పందించకుంటే కోర్టును ఆశ్రయిస్తా

## ఐదు కంపెనీలపై హైడ్రా కమిషనర్‌కు కాటిపల్లి ఫిర్యాదు

**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఈరోజు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో కలిశారు. చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న పలు కంపెనీలపై ఆయన ఫిర్యాదు చేశారు. ఆయా కంపెనీల పేర్లు ఏమిటో కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించి రెండు నెలల క్రితమే తాను మాట్లాడానని వెల్లడించారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకుంటే కోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. రెండు నెలల క్రితం తాను మాట్లాడానని, ఆ తర్వాత పది రోజులకు... అనుమతులు ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లబోమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారని గుర్తు చేశారు.కానీ చెరువులను కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తాను ఫిర్యాదు చేసిన ఐదు కంపెనీలకు అనుమతులు ఇచ్చిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం... గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ కొత్త నాటకానికి తెరలేపిందని విమర్శించారు.అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఈ ఐదు సంస్థలకు సంబంధించి అనుమతులిచ్చిన అధికారులు, అండగా ఉన్న ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూఆక్రమణలను అరికట్టేందుకు కొత్త చట్టాన్ని తీసుకురావాల్సి ఉందన్నారు.



# ఆల్విన్ కాలనీ డివిజన్ గోవింద చౌరస్తా వద్ద తెలంగాణ తల్లికి పాలాభిషేకం...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చినందుకు నిరసనగా మంగళవారం ఆల్విన్ కాలనీ ప్రధాన కూడలి అయిన గోవింద్ హోటల్ చౌరస్తా వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ఆధ్వర్యంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, కార్పొరేటర్ మాధవరం రోజాదేవితో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించి ఘనత సాధించిన అనే హీనమైన ఆలోచనలో ఉన్న సిఎం రేవంత్ ని తెలంగాణ ప్రజలు ఎన్నడూ క్షమించబోరని భాదను వ్యక్తం చేస్తూ రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలే రేవంత్ కి బుద్ధి చెప్తారని తెలంగాణ తల్లికి జరిగిన అవమానానికి అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు రాములు గౌడ్,సాయి గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, బలస్వామి,అనిల్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# మోహన్‌బాబు నివాసంలో మంచు మనోజ్‌పై దాడి

జల్‌పల్లిలో మరోసారి ఉద్రిక్తత

మనోజ్‌ను అడ్డుకున్న భద్రతాసిబ్బంది

గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లినమనోజ్

మంచు ఫ్యామిలీలో తారాస్థాయికి చేరిన వివాదాలు

ప్రాణహాని ఉందని అదనపు డీజీపీకి మనోజ్ దంపతుల ఫిర్యాదు





**హైదరాబాద్,డిసెంబర్ 10తెలుగు వెలుగు:**

మంచు ఫ్యామిలీలో ఉద్రిక్తతలు మరింత వేడెక్కాయి. ఉదయం నుంచి మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ మధ్య జరిగిన చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. దీంతో సాయంత్రం భార్యతో కలిసి అడిషనల్ డీజీపీని కలిసిన మనోజ్ కాసేపటి క్రితం తిరిగి జల్?పల్లి చేరుకున్నాడు. లోనికి వెళ్లిన మంచు మనోజ్‌పై దాడి జరిగినట్లు తెలుస్తోంది. చిరిగిన చొక్కాతో మంచు మనోజ్ బయటకు రావడం కనిపించింది. ముందుగా మనోజ్ దంపతులను అక్కడున్న భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. గేట్లు తీయాలంటూ సెక్యూరిటీ సిబ్బందిపై మనోజ్ మండిపడ్డారు. తమ కుమార్తె లోపల ఉందని లోనికి వెళ్లాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎంత సేపటికి గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లాడు. కాసేపటి తరువాత మంచు మనోజ్ చిరిగిన చొక్కాతో బయటకు రావడం కనిపించింది. ఈ సమయంలో లోనికి వచ్చిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు ఆగ్రహంతో ఊగిపోయారు. వారిపై చేయిచేసుకున్నారు. బౌన్సర్ల దాడిలో ఓ కెమెరామెన్ కిందపడిపోయారు. మీడియా ప్రతినిధులను బయటకు నెట్టి బౌన్సర్లు గేటుకు తాళం వేశారు. మరోవైపు మంచు కుటుంబంలోని వివాదాలు పరస్పర ఫిర్యాదులతో రచ్చకెక్కాయి. మోహన్‌బాబు ఫిర్యాదు మేరకు హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మనోజ్?పై కేసు నమోదైంది. ఇవాళ పెద్దమనుషుల సమక్షంలో జరిగిన మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఇది ఆస్తికోసం కాకుండా ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటమని మనోజ్ తెలిపారు. తన భార్య మౌనికతో కలిసి అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిశారు. న్యాయం కోసం స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని వారు అదనపు డీజీపీకి విజ్ఞప్తి చేశారు.రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలోని మంచు మోహన్ బాబు ఇంటి వద్ద ఉదయం నుంచి హైడ్రామా నెలకొంది. న్యాయం చేయాలంటూ మనోజ్ అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిసే వరకు పరిస్థితులు దారితీశాయి. ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు తనపై దాడికి యత్నించారని మనోజ్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమారుడు మనోజ్?తో పాటు ఆయన భార్య మౌనికతో తనకు హాని ఉందని రాచకొండ కమిషనర్‌తో పాటు పహాడీషరీఫ్ పీఎస్?లో మోహన్ బాబు సైతం ఫిర్యాదు చేశారు. ఇరువురి ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే నిన్న పెద్ద మనుషుల సమక్షంలో మోహన్ బాబుకు, మనోజ్?కు మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరువురు స్టేషన్లో పరస్పరం ఫిర్యాదులు చేశారు. తాజాగా ఇవాళ విదేశాల నుంచి తిరిగి వచ్చిన పెద్ద కుమారుడు విష్ణుకు మోహన్ బాబు ఎయిర్?పోర్ట్?లో స్వాగతం పలికి ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం సన్నిహితుల సమక్షంలో మోహన్ బాబు, విష్ణు, మనోజ్ సమస్య పరిష్కారానికి చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే కాసేపటికి ఉన్నపళంగా చర్చల మధ్యలోంచే భార్య మౌనికతో పాటు బౌన్సర్లను తీసుకొని మనోజ్ బయటకు వచ్చారు. చర్చల సమయంలో తన భార్యతో పాటు తన బౌన్సర్లను బయటకు పంపే ప్రయత్నం చేశారని మనోజ్ మీడియాకు తెలిపారు. పోలీసులు సైతం తనకు రక్షణ కల్పిస్తామని నమ్మబలికి తన బౌన్సర్లనే బెదిరించారని మనోజ్ వివరించారు. పోలీసుల ఏకపక్ష ధోరణిని ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ వివాదంలో తన భార్యతో పాటు 7 నెలల కుమార్తెను లాగడం అమానుషం అంటూ మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మోహన్ బాబు నివాసం వద్ద నుంచి మనోజ్ వెళ్లిపోయిన తర్వాత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మనోజ్ బౌన్సర్లకు, విష్ణు బౌన్సర్లకు మధ్య వివాదం తలెత్తి ఘర్షణకు దారితీసింది. జోక్యం చేసుకున్న విష్ణు ఇరువర్గాల బౌన్సర్లకు సర్దిచెప్పి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. మనోజ్ తరఫు బౌన్సర్లను విష్ణు గేటు బయటకు పంపించారు. అనంతరం ఆయన తరఫు బౌన్సర్లను మందలించారు. ఈ క్రమంలో మనోజ్ తరఫు బౌన్సర్లను కూడా భూమా మౌనిక మందలించారు. ఘర్షణ వాతావరణం తలెత్తేలా ప్రవర్తించొద్దని సూచించారు.అనంతరం బౌన్సర్లంతా గేటులోపలికి వెళ్లారు. ఇదిలా ఉండగా మోహన్‌బాబు నివాసానికి ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, సీఐ గురువారెడ్డి చేరుకున్నారు. మోహన్ బాబు వాంగ్మూలం నమోదు చేసుకుని వెళ్లిపోయారు. అనంతర ఓ న్యాయవాది మోహన్‌బాబు ఇంట్లోకి వెళ్లారు. తదుపరి తీసుకోవాల్సిన చర్యల గురించి, చట్టప్రకారం ముందుకెళ్లాల్సిన తీరు గురించి మోహన్‌బాబు న్యాయవాదితో చర్చించినట్లు సమాచారం. మరోవైపు ఏ కుటుంబంలోనైన గొడవలు సర్వసాధారణమని ఎంతో మంది కుటుంబాల్లో వివాదాలను పరిష్కరించి కలిపానని మోహన్ బాబు తెలిపారు. తమ కుటుంబంలో తలెత్తిన వివాదాన్ని కూడా సామరస్యంగా పరిష్కరించుకుంటామని వెల్లడించారు. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగావున్నాయి. ఆత్మ గౌరవం కోసం చేస్తున్న పోరాటంలో తనకు న్యాయం జరిగే వరకూ ఎక్కడివరకైనా వెళ్తానని మనోజ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే భార్య మౌనికతో వెళ్లి డీజీపీ జితేందర్?ను కలిశారు. పోలీసుల తీరుతో పాటు తనకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. ఇక ఈ ఘటనలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

# అమరావతి పనులకు ప్రభుత్వం ఆమోదం

## 20 సివిల్ పనులకు రూ. 11,467 కోట్ల మేర వ్యయం

**అమరావతి,డిసెంబర్10తెలుగు వెలుగు:**


రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పనులకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఆర్డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులకు ఆమోదముద్ర వేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. రాజధాని పరిధిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ. 11,467 కోట్ల మేర వ్యయం అవుతుందని ప్రభుత్వం పేర్కొంది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణం పూర్తికి నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం ఈ నిధుల్ని వెచ్చించాలని నిర్ణయించింది. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగు వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరుకొండ వద్ద రిజర్వాయర్ నిర్మాణం కోసం సీఆర్డీఏ రూ.1585 కోట్లు వెచ్చించనుంది. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టులో భాగంగా 12 టవర్లుతో 1200 అపార్ట్‌మెంట్ల నిర్మాణం కోసం రూ.984 కోట్లు కేటాయించింది. రాజధాని పరిధిలో వరద నీటి కాలువలు, డ్రెయిన్లు, నీటి సరఫరా నెట్‌వర్క్, సీవరేజీ, యుటిలిటీ డక్టులు, పాదచారుల బాట, సైకిల్ ట్రాక్‌ల ఏర్పాటుకు నిధులు వెచ్చించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

# బాబు క్యాబినెట్‌లోకి నాగబాబు!?

## మంత్రి పదవిని నాగబాబుకు కేటాయించాలని నిర్ణయం!

## త్వరలోనే అధికారికంగా రానున్న ప్రకటన

**అమరావతి,డిసెంబర్10తెలుగు వెలుగు:**



జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నటుడు నాగబాబును రాజ్యసభకు పంపుతారనే ప్రచారం ఇటీవల జోరుగా సాగింది. రాష్ట్రంలో ఖాళీ అయిన మూడు స్థానాల్లో ఒకటి నాగబాబుకు ఇస్తారని ఊహాగానాలు వెలువడ్డాయి. కానీ, మూడు సీట్లకు వేరే అభ్యర్థులను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయనకు మంత్రి పదవి దక్కనున్నట్లు తెలిసింది. నాగబాబును మంత్రివర్గంలోకి చంద్రబాబు తీసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఏపీలో ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం 25 మందిని క్యాబినెట్‌లోకి తీసుకొవచ్చు. ప్రస్తుతం 24 మంది మంత్రులు ఉన్నారు. ఇందులో జనసేన నుంచి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, బీజేపీ నుంచి ఒకరికి మంత్రిగా అవకాశం దక్కింది. ఇప్పుడు ఏపీ క్యాబినెట్‌లోకి నాగబాబును కూడా తీసుకోనున్నట్లు సమాచారం. మిగిలిన ఆ ఒక్క మంత్రి పదవిని నాగబాబుకు కేటాయించాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీనిపై త్వరలోనే అధికార ప్రకటన రానున్నట్లు సమాచారం.

# కరోనా మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు


## కొవిడ్ వ్యాక్సిన్ ప్రజల ప్రాణాలను కాపాడింది

## సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం

## వ్యాక్సిన్ వల్ల తమ పిల్లలు మృతి చెందారంటూ పిటిషన్

**న్యూఢిల్లీ,డిసెంబర్10తెలుగు వెలుగు:**

కరోనా సమయంలో కొవిడ్ వ్యాక్సిన్ ప్రజల ప్రాణాలను కాపాడిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు తెలిపింది. కరోనా వ్యాక్సిన్ కారణంగా తమ పిల్లలు మృతి చెందారంటూ ఇద్దరు మహిళల తల్లిదండ్రులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీవీ వరాలేతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ వాదనలు వినిపించారు. కొవిడ్-19 మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు అన్నారు. వ్యాక్సిన్ పంపిణీ కారణంగా ప్రజల ప్రాణాలు నిలబడ్డాయన్నారు. వ్యాక్సినేషన్, దాని దుష్ప్రభావాల అంశాన్ని సుప్రీంకోర్టు ఇప్పటికే సమగ్రంగా పరిశీలించిందన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... వ్యాక్సిన్ విషయంలో ఎలాంటి వివాదం లేదని, కానీ ఆ వ్యాక్సినేషన్ తర్వాతే వారు చనిపోయారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వీరి మృతిపై నిపుణులతో కూడిన వైద్య బృందాన్ని ఏర్పాటు చేయడం, పోస్టుమార్టం నివేదికను ఇవ్వడం, నిర్దేశించిన కాల వ్యవధిలో దర్యాప్తు పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఇరువురి వాదనలు విన్నసుప్రీంకోర్టు పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తున్నట్లు తెలిపింది.



# సంజయ్ మల్హోత్రకు అభినందనలు

## మల్హోత్రకు అపారమైన అనుభవం ఉంది

## సైబర్ సెక్యూరిటీ ఆర్బీఐ ముందున్న అతిపెద్ద సవాల్

## ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడి

## ఆర్బీఐ గవర్నర్‌గా చివరిరోజు శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

న్యూఢిల్లీ,డిసెంబర్10తెలుగు వెలుగు: సైబర్ సెక్యూరిటీ అంశం సవాల్‌గా మారుతోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ అన్నారు. ఆర్బీఐ గవర్నర్‌గా తన చివరిరోజున విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్త ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్న సంజయ్ మల్హోత్రకు అభినందనలు తెలిపారు. ఆయనకు అపారమైన అనుభవం ఉందని, సీబీడీసీ, యూఎల్‌ఎక్స్ వంటి ఆర్బీఐ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, సైబర్ సెక్యూరిటీ ఆర్బీఐ ముందున్న అతిపెద్ద సవాల్ అన్నారు. సైబర్ హెచ్చరికలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కొత్త టెక్నాలజీని ఉపయోగించే అంశంపై దృష్టి సారించాలన్నారు. అలాగే, ద్రవ్యోల్బణం, వృద్ధి మధ్య సమతుల్యతలను పునరుద్ధరించడం అత్యంత ముఖ్యమైన విషయమన్నారు. గత నాలుగేళ్లుగా కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, దీంతో గత అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠస్థాయి 6.21 శాతానికి పెరిగిందన్నారు.ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర బ్యాంకు బృందానికి ఆయన ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు పదవీ విరమణ చేయనున్నానని... ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. దేశానికి సేవ చేసే అవకాశం కల్పించిన మోదీకి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. ఆర్థికమంత్రిత్వ శాఖ, ఆర్బీఐ మధ్య గత ఆరేళ్లుగా సమన్వయం బాగుందని పేర్కొన్నారు.





# కాలం తాకిడిలో సోషలిజం స్ఫూర్తి..

**న్యూఢిల్లీ,డిసెంబర్10 తెలుగు వెలుగు:**

దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు రాజ్యాంగ వత్రోత్సవం ముందురోజైన నవంబర్ 25న ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని చెప్పాలి. రాజ్యాంగం అవతారిక (ప్రియాంబుల్)లో 42వ సవరణ ద్వారా చేర్చిన సెక్యులర్, సోషలిస్ట్ పదాలను తొలగించాలంటూ దాఖలైన కేసును కొట్టివేస్తూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజయ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ల ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో.. ఆ రెండు పదాల స్ఫూర్తిపై గత కొంత కాలంగా కొందరు చేస్తున్న అసంబద్ధ వాదనలను, వారు వ్యాప్తి చేసిన అయోమయాన్ని పటాపంచలు చేసినట్లయింది. దేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరిస్తూ రాజ్యాంగ పీఠికలో 'సోషలిజం' అని, కొన్ని మతాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ 'సెక్యులర్' అని పేర్కొనడం హిపోక్రసీ (కపటత్వం) అని కొందరి వాదన. అందువల్ల ఆ రెండు పదాలను తొలగించాలంటూ 2020లో సుప్రీం కోర్టులో ఓ వ్యక్తి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దానికి అనుబంధంగా మాజీ రాజ్యసభ సభ్యులు సుబ్రమణ్యస్వామి కూడా మరొక దావా వేశారు. ఈ రెండింటిని కలిపి విచారించిన సుప్రీం కోర్టు ధర్మాసనం సరైన సమయంలో సరైన తీర్పును ఇచ్చింది. తెలుగులో స్వామ్యవాదంగా పేర్కొనే సోషలిజం పెట్టుబడిదారీ విధానానికి పూర్తి వ్యతిరేకమని చాలామంది భావన. పెట్టుబడిదారీ విధానంలో సామాన్యులు నష్టపోతారని, సంపన్నులకే లాభం అని, అదే సోషలిస్ట్ సమాజంలో అయితే వర్గ విబేధాలు లేకుండా ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిస్తారని అనేక సంవత్సరాలపాటు ప్రచారం జరిగిన మాట నిజం. నిజానికి 'సోషలిజం' కు విస్తృతార్థం ఉంది. దానిని గ్రహించలేనివారు దానిని తప్పుగా అన్వయించుకొని ఆ పదాన్ని, అదేవిధంగా సెక్యులర్ అనే పదాన్ని రాజ్యాంగ పీఠిక నుంచి తొలగించాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తీర్పు వెలువరించిన న్యాయమూర్తులు సోషలిజం లేదా సోషలిస్ట్ అనే పదాల విస్తృతార్థాన్ని చక్కగా విడమర్చి వివరిస్తూ.. "సంక్షేమ రాజ్యానికి కట్టుబడి ఉండటం, సమాన అవకాశాలకు భరోసా ఇవ్వడం సోషలిజం విధానంగా చూడాలి. రాజ్యాంగ పీఠికలో 'సోషలిస్ట్' అనే పదం ఉన్నంత మాత్రాన ఏదో ఒక ప్రత్యేక ఆర్థిక విధానాన్ని అనుసరించాలని నిర్దేశించడం కాదు" అని చెప్పారు. సోషలిజం అనే భావనను చాలామంది పొరపాటుగా అర్థం చేసుకోవడం వెనుక చారిత్రక నేపథ్యం ఉంది. ముఖ్యంగా, బ్రిటన్, అమెరికాలు అనుసరించిన ఆర్థిక విధానాన్ని పెట్టుబడిదారీ విధానంగా, సోవియట్ రష్యా అనుసరించిన విధానాన్ని సోషలిస్ట్ విధానంగా పిలుచుకోవడం జరిగింది.

20 శతాబ్ది ప్రథమార్ధంలో, అంటే భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత్తోసహా ప్రపంచంలోని అనేక దేశాలు పలు పోరాటాలు చేశాయి. వర్ణవివక్ష, అణచివేత, హక్కుల ఉల్లంఘన, ఆర్థిక దోపిడీకి పాల్పడిన బ్రిటీష్ పాలకుల విధానాలను ఒక్క భారత్లోనే కాదు.. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా దేశాలు అనేకం తీవ్రంగా వ్యతిరేకించాయి. అదే సమయంలో సోవియట్ రష్యాలో కార్మికవర్గం సంఘటితమై జరిగిన విప్లవం ఈ దేశాలకు స్ఫూర్తి నందించాయి. పేదరికం, పీడన, బానిసత్వం వదిలించుకోవడానికి ఉద్యమాలే మార్గంగా భావించి ఆ బాటనే పట్టాయి. రెండవ ప్రపంచయుద్ధంలో 'ఫాసిజం' ఓటమి చెందడంతో సోవియట్ రష్యా అనుసరించే సోషలిస్ట్ నమూనాకు తృతీయ ప్రపంచ దేశాలో సానుకూలత వ్యక్తం అయింది. అదొక ఆదర్శవాద విధానంగా చూడబడింది. ఆ సమయంలోనే దేశంలో ఉవ్వెత్తున ఎగసిన జాతీయోద్యమంలో పాల్గొన్న వ్యక్తులు, పార్టీల కారణంగా పలు రకాల విధానాలు, పద్ధతులు కలగలిసినప్పటికీ ప్రధానంగా స్వామ్యవాద భావనలు, స్వామ్యవాద విలువలే ప్రజల్ని ఎక్కువగా ఆకర్షించాయి. జాతీయతా భావన అందరిలో పెల్లుబుకింది. స్వాతంత్రోద్యమంలో ప్రధాన భూమిక వహించిన కాంగ్రెస్ పార్టీ 1931లో చేసిన కరాచీ రిజల్యూషన్లో చాలా స్పష్టంగా తమ విధానాన్ని ప్రకటించింది. దేశానికి స్వాతంత్ర్యం సాధించిన తర్వాత దేశ ప్రజల సామాజిక, ఆర్థిక సమానత్వానికి కట్టుబడి పని చేస్తామని తీర్మానించింది. స్వతహాగా సోషలిస్ట్ భావాలు గలిగిన డా? బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించే బాధ్యత స్వీకరించిన సందర్భంలో "దేశ ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యల పరిష్కారానికి సోషలిజం నిజమైన ఔషదాన్ని అందించగలదు" అని అన్నారు. రాజ్యాంగసభలో జరిగిన వాడివేడీ చర్చల సందర్భంగా డా? బి.ఆర్. అంబేద్కర్ తన వాదన వినిపిస్తూ "ఆర్థిక విధానం ఎంచుకొనే స్వేచ్ఛను ఇవ్వకుండా భవిష్యత్ తరాల చేతులు కట్టేయడం సరికాదు" అని అన్నారు. దేశ ప్రజలకు ఆర్థిక, సామాజిక న్యాయం చేయడం అనే లక్ష్యం సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయం ద్వారానే నెరవేరుతుంది కనుక ప్రత్యేకంగా 'సోషలిస్ట్' పదాన్ని రాజ్యాంగ పీఠికలో చేర్చలేదు. అయితే, ఎమర్జెన్సీ సమయంలో నాటి దేశ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చొరవతో పార్లమెంట్ రాజ్యాంగానికి 42వ సవరణ చేసి రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోషలిస్ట్ అనే పదాలు చేర్చారు. ఆ సవరణ జరిగిన 44 సంవత్సరాల తర్వాత రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోషలిజం పదాలను చేర్చడాన్ని తప్పుపడుతూ 2020లో సుప్రీం కోర్టులో కేసు



వేయడంతోనే మళ్లీ 'సోషలిజం' స్ఫూర్తిపై గత 4 ఏళ్లుగా చర్చలు, వాదోపవాదాలు చోటు చేసుకొన్నాయి. ప్రముఖ న్యాయవాది నానీఫాల్కీవాలా మన దేశంలో 'సోషలిజం' తప్పుగా బ్రాండ్ అయింది అని అన్నారు 1972లో. దేశంలోని పేదరికాన్ని సమానంగా పెంచడమే 'సోషలిజం'గా చెలామణి అవుతోందని వెటకారంగా అన్నారు. 'గరీబీ హటావో' (పేదరికాన్ని పారద్రోలాలి) అని ఇందిరాగాంధీ పిలుపునిస్తే.. కొందరు అమీరీ హటావో (సంపదను పారద్రోలాలి) అని అర్థం చేసుకొంటున్నారని నానీఫాల్కీవాలా చమత్కరించారు. దేశ స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దేశంలో 'మిశ్రమ ఆర్థిక వ్యవస్థ'కు బాటలు పర్చినప్పటికీ దశాబ్దాలపాటు దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి నామమాత్రంగానే పెరిగింది. నెహ్రూ అనుసరించిన విధానాన్ని కమ్యూనిస్టు పార్టీలు వ్యతిరేకించాయి. కమ్యూనిస్టు పార్టీ రెండుగా విడిపోయిన తర్వాత ఒకరు చైనా నమూనాను, మరొకరు సోవియట్ రష్యా నమూనాను సమర్థించారు. సోషలిజం విధానమే ఆదర్శప్రాయమైందన్న అభిప్రాయాన్ని కమ్యూనిస్టులు ప్రచారం చేశారు. 'సోషలిజం' పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకమని.. పెట్టుబడిదారీ వ్యవస్థలో పేదవాళ్ల శ్రమ దోపిడీకి గురవుతుందని బలమైన ప్రచారం జరిగింది. పరిశ్రమలన్నీ పెట్టుబడిదారీ యాజమాన్యం నుంచి కార్మికుల యాజమాన్యం క్రిందికి రావడమే సంపూర్ణ సోషలిజం లక్ష్యం అనే నినాదాలు దేశంలో చాలా కాలం విన్పించాయి. పరిశ్రమల్ని జాతీయం చేయాలని కొందరు కమ్యూనిస్టులు తరచుగా పిలుపునిచ్చేవారు. పెట్టుబడిదారీ వ్యవస్థను వ్యతిరేకించేవారందరూ అభ్యుదయ వాదులుగా పిలవబడ్డారు. సంపన్నులంతా దుర్మార్గులని, సామాన్యులు మంచివారనే నెరేటివ్తో మెజార్టీ నవలలు, సినిమాలు కూడా వచ్చాయి. దీంతో సామాన్య ప్రజల్లో అనేక అపోహలు ఏర్పడ్డాయి. అయితే, ఒక్క తూటా పేలకుండా, ఏ ఒక్క వ్యక్తి మరణించకుండా ఎప్పుడైతే సోషలిస్ట్ సోవియట్ యూనియన్ తనకుతానుగా కుప్పకూలిందో, అప్పట్నుంచీ సోవియట్ రష్యాలో అమలైన 'సోషలిజం' విధానాలకు నిజమైన అర్థమేమిటన్న అంతర్మథనం భారత్తో సహా చాలా దేశాలలో మొదలయింది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడంతో ఆ దేశాల ఆర్థిక వ్యవస్థల్లోని లోపాలు అంతర్జాతీయ సమాజానికి వెల్లడయ్యాయి. దాంతో, ఏ దేశమూ తనకున్న పరిమిత ఆర్థిక వనరులతో పైకెదగలేదనిబీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలతో అనుసంధానం కావడం అనివార్యం అని చాలా దేశాలు గ్రహించాయి. భారత్కు సంబంధించినంతవరకు 1991లో మొదలైన మొదటి దశ ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థికాభివృద్ధికి కీలకంగా పని చేశాయి. అప్పటివరకు దేశంలో రాజ్యమేలిన లైసెన్స్ రాజ్కు మంగళం పాడి.. ప్రజలందరికీ సమాన అవకాశాలను పొందే విధంగా అనేక రంగాల ద్వారాలను తెరవడం జరిగింది. దాంతో ప్రజలకు నిత్యావసరాలుగా మారిన వంటగ్యాస్, టెలిఫోన్ సౌకర్యం వంటివి సామాన్యులకు సైతం దక్కాయి. అదే సమయంలో అందుబాటులోకి వచ్చిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తోడు కావడంతో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడి పరుగుపెట్టింది. దేశంలోకి పెట్టుబడులు రావాలని, పరిశ్రమల స్థాపన జరగాలని, దేశ సంపద పెరగాలని, పెరిగిన సంపద అన్ని వర్గాలకు చేరాలని.. అదే భారత రాజ్యాంగం ప్రవచించిన ఆర్థిక,సామాజిక న్యాయం అని పాలకులకు అర్థం అయింది. కనుకనే, దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలు తమకు అధికారం ఇస్తే ఆ పంథానే అనుసరిస్తామని ఎన్నికలలో హామీలిస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక ఆ పార్టీలు హామీ ఇచ్చిన విధంగానే సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ.. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు ఇవ్వడంలో ఇంకా తాత్సారం చేస్తున్నాయి. నానా ఫాల్కీవాలా చెప్పినట్లు 'సోషలిజం' 4 ప్రధాన లక్ష్యాలను అందిస్తుంది. అవి దేశ స్థూల జాతీయోత్పత్తిలో పెరుగుదల, ప్రతి ఒక్క పౌరుడికి పని లభించడం, ఆదాయాల పంపిణీలో తగిన న్యాయం జరగడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడడం. భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇదే. ఈ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పనిచేసినప్పుడు దేశంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం జరిగి సంపూర్ణ సోషలిజం అమలవుతుంది.

## మహిళలకు లాడ్లీ బహనా యోజన కింద ఏటా రూ.15 వేలు

### నేడు లబ్ధిదారుల 19వ విడుత ఖాతాల్లోకి జమ

**న్యూఢిల్లీ,డిసెంబర్10తెలుగు వెలుగు:**

మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల పథకాలు ప్రవేశపెడుతూ ఉంటాయి. ఈ క్రమంలోనే నెల నెలా అకౌంట్లలో డబ్బులు జమ చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే లాడ్లీ బహనా యోజన కింద మహిళలకు ఏటా రూ.15 వేలు జమ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ లాడ్లీ బహనా యోజనలో భాగంగా 19వ ఇన్స్టాల్మెంట్ కింద రేపు లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయనున్నారు. మధ్యప్రదేశ్లో అధికారంలో ఉన్న మోహన్ యాదవ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం.. మహిళల కోసం లాడ్లీ బహనా యోజన పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద లబ్ధిదారులైన మహిళల ఖాతాల్లో నెలకు రూ.1250 జమ చేస్తోంది. మొత్తంగా ఒక్కో మహిళకు ఏడాదికి రూ.15 వేలు అందిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా లాడ్లీ బహనా యోజన 19వ ఇన్స్టాల్మెంట్ కింద రేపు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. డబ్బులు అకౌంట్లలో వేయనున్నారు. ఈ సందర్భంగా అర్హులైన మహిళలు.. తమ ఖాతాల్లో డబ్బులు పడ్డాయో లేదో తెలుసుకునేందుకు వెబ్సైట్లో చెక్ చేసుకోవాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. డిసెంబర్ 11వ తేదీన జన్ కళ్యాణ్ పర్వ్ ప్రారంభించనున్న సీఎం మోహన్ యాదవ్.. లాడ్లీ బహనా యోజన 19వ విడత డబ్బులు విడుదల చేయనున్నారు.లాడ్లీ బహనా యోజన కింద ప్రతీ మహిళకు నెలకు రూ.1250 చొప్పున ఏడాదికి రూ.15వేలు అందనున్నాయి. ఆధార్ కార్డుతో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్లో నేరుగా డబ్బులు జమ చేయనున్నారు. 2023 జూన్ నుంచి మధ్యప్రదేశ్లో మహిళలకు ఆర్థికంగా స్వతంత్ర్యంగా తమ కాళ్ల మీద తాము నిలబడేందుకు, వారి పిల్లలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించేందుకు గానూ బీజేపీ ప్రభుత్వం ఈ లాడ్లీ బహనా యోజనను ప్రవేశపెట్టింది. లాడ్లీ బహనా యోజన కింద ప్రభుత్వం నుంచి నేరుగా సాయం పొందేందుకు లబ్ధిదారులు తప్పనిసరిగా మధ్యప్రదేశ్కు చెందినవారు అయి ఉండాలి. మహిళలకు పెళ్లి అయి ఉండాలి. భర్త చనిపోయిన మహిళలు, విడాకులు తీసుకున్న వారు, ఒంటరి మహిళలలు ఎవరైనా ఈ లాడ్లీ బహనా యోజనకు అప్లై చేసుకోవచ్చు. ఇక మహిళల వయసు.. 21 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉండాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలు పెట్టింది.



## తెలంగాణతల్లి విగ్రహాన్ని విగ్రహానికి పంచామృతంతో అభిషేకం చేసిన

### కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం మార్చినందుకు నిరసనగా మంగళవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం

గోవింద్ హెూటల్ చౌరస్తా ఎల్లమ్మ బండ పోయే రోడ్డు దగ్గర తెలంగాణ తల్లి విగ్రహానికి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పంచామృతాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లినీ చూడగానే చేతులెత్తి దండం పెట్టే విధంగా ఉండాలి కానీ ఇలా ఒక పేదరాలిగా చూపించడం రేవంత్ రెడ్డి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. మన తెలంగాణ ఉద్యమకారులు సాహితీవేత్తలు రచయితలు అందరూ వారి ఊహల్లో వారి కవిత్వాల్లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా చిత్రించిన రూపం, ఉద్యమంలో నుంచి పుట్టిన రూపం తెలంగాణ తల్లి నెత్తిపైనున్న కిరీటంలోని వజ్రం ఈ గడ్డమీద పుట్టినది అన్నారు. అలాగే మన సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నామైన ఆడపడుచుల ఆత్మగౌరవానికి చిహ్నామైన బతుకమ్మ, చేనేత వస్త్రాలకు నిలయమైన తెలంగాణ గడ్డకు చిహ్నామైన తెలంగాణ తల్లి పట్టుచీరను తొలగించడం తెలంగాణ సంస్కృతి పైన దాడి చేయడం కెసిఆర్ ముఖ్యమంత్రి అయిన మొదటి రోజే కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సెక్రటేరియట్లో పెట్టిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని సకల మర్యాదలతో గాంధీభవన్ కు పంపుడు ఖాయం అన్నారు. మహిళలకు ఇచ్చిన గ్యారంటీలు పూర్తి చేయకుండా వారిని మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చక పోగా అవి నెరవేర్చమని అడిగినందుకు మహిళలపై దాడులు చేయడం సబబు కాదని అన్నారు. ఆశ వర్కర్లను మగ పోలీస్ వాళ్లతోటి కొట్టించడం మహిళలకు గౌరవం ఇవ్వకుండా కౌరవ పాలన సాగిస్తున్నారని రేవంత్ రెడ్డి మీ పద్ధతి మార్చుకోకపోతే త్వరలోనే మహిళలు అందరూ ఏకమై మరో ఉద్యమానికి దారితీస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు నిమ్మల సంతోష్ రావు, మాచర్ల భద్రయ్య, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, ఎర్రవెల్లి సతీష్ రావు, రాములు గౌడ్, ఆంజనేయులు, జగదీష్ గౌడ్, యశ్వంత్, వాసు, రవీందర్రావు, బాబు,కొండల్ రావు, శేఖర్, రామారావు,ప్రవీణ్, కిరణ్, రాములు, రవి,రమణారెడ్డి,శ్రీనివాస్,రవి, వెంకట్ రెడ్డి, కృష్ణ, కరుణాకర్, రామ్మూర్తి, రాజు, ప్రభాకర్, చానప్పా, రాజు, కుమార్ యాదవ్, శ్రీధర్, సురభి రమేష్ రావు, సాయి గౌడ్, బలస్వామి, చంద్రశేఖర్ గౌడ్,అనిల్, వెంకటేష్, రమేష్ రావు, మాధవి రెడ్డి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.



## సిద్దిపేటలో తిరుమల శ్రీవారి ఆలయం నిర్మించండి

### టీటీడీ ఛైర్మన్కు హరీష్రావు వినతి

**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

తెలుగు ప్రజలంతా కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం.. త్వరలోనే సిద్దిపేట లో కొలువు దీరనుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. మంగళవారం (డిసెంబర్ 09న) తిరుపతి వెళ్లిన హరీశ్ రావు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిని కలిశారు. సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం చేపట్టాలని కోరారు. వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం కోమటి చెరువు ప్రాంతంలో ఇప్పటికే.. 5 ఎకరాల 10 గుంటల స్థలాన్ని మంజూరు చేశామని టీటీడీ ఛైర్మన్తో హరీశ్రావు తెలిపారు. గతంలోనే టీటీడీకి చెందిన ఇంజనీరింగ్ అధికారులు కోమటి చెరువు ప్రాంతంలో పర్యటించి ఆలయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారని బీఆర్ నాయుడికి తెలిపారు. అందులు అనుగుణంగానే ఆలయ నిర్మాణ నమునా, డిజైన్లను కూడా రూపొందించారని వివరించారు. తిరుపతి వెంకటేశ్వర స్వామిని తెలుగు ప్రజలంతా ఎంతో ఇష్టంగా కొలుస్తారని.. ఇలవేల్పుగా భావిస్తారని తెలిపారు. అలాంటి శ్రీవారి ఆలయం సిద్దిపేటలో నిర్మించడం గొప్ప అదృష్టమని హరీశ్రావు చెప్పుకొచ్చారు.వచ్చే టీటీడీ బోర్డు మీటింగ్లో సిద్దిపేటలో వెంకటేశ్వర దేవాలయ నిర్మాణానికి ఆమోదం తెలిపేలా చొరవ తీసుకోవాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. కాగా.. ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా బీఆర్ నాయుడినే రావాల్సిందిగా హరీష్ రావు కోరారు. అందుకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. వెంటనే చీఫ్ ఇంజనీర్ అధికారి, సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో.. సిద్దిపేటలో త్వరలోనే.. తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడు కొలువుదీరనున్నాడన్న మాట.కాగా.. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో.. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో తిరుమలేశుని దేవాలయాలు నిర్మించటమే కాకుండా పాడుబడిపోతున్న ప్రముఖ పుణ్యక్షేత్రాలను పునరుద్ధరించే బృహత్కార్యాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే.. సిద్దిపేటలో కూడా టీటీడీ ఆలయాన్ని నిర్మించేందుకు గతంలోనే ప్రతిపాదన చేశారు. అందుకు కావాల్సిన స్థలాన్ని కూడా కేటాయించటం.. దాన్ని టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించటం, డిజైన్లు కూడా ఫైనల్ చేయటం జరిగిపోయాయి. అయితే.. తెలంగాణ, ఏపీల్లో ప్రభుత్వాలు మారటం, టీటీడీ బోర్డు కూడా మారిపోవటంతో.. ఈ నిర్మాణ పనులు పట్టాలెక్కలేదు. దీంతో.. హరీష్ రావే మరోసారి టీటీడీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లటం గమనార్హం.



## 46 జీవోపై ప్రభుత్వ వైఖరి ఏంటి?

### పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానం ఏమిటి?

### సరైన కౌంటర్ దాఖలు చేయండి

### తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశం

### తదుపరి విచారణను జనవరి 27కు వాయిదా

**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. తెలంగాణలో 5010 పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం రేవంత్ రెడ్డి సర్కార్ జీవో నెంబర్ 46ను సవాలు చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు కాగా.. ప్రతివాది అయిన తెలంగాణ ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన 46 జీవోను సవాలు చేస్తూ.. కొందరు అభ్యర్థులు మొదట హైకోర్టును ఆశ్రయించగా.. వారి వాదనలను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ మేరకు ఆగస్టు 28వ తేదీన ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. దీంతో.. హైకోర్టు తీర్పును సవాలు చేస్తున్న మాటూరి శ్రీకాంత్ సహా.. 74 మంది అభ్యర్థులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు.అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్పై.. జస్టిస్ అభయ్ ఎస్ ఓక, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే.. ప్రతివాదులైన తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. 46 జీవోపై తమ వైఖరి, పోస్టుల భర్తీ విషయంలో అవలంబించిన విధానంపై కౌంటర్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను జనవరి 27వ తేదీకి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో.. బాధితుల తరఫు న్యాయవాది ఆధిత్య సోండీ.. కేసు పరిష్కారమయ్యే వరకు ఖాళీగా ఉన్న 900 పోస్టుల భర్తీని నిలిపేయాలని వాధించారు. స్పందించిన సుప్రీం కోర్టు.. తదుపరి విచారణ వరకు వేచిచూడాలని స్పష్టం చేసింది. బాధితుల పక్షాన విచారణకు బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఏనుగుల రాకేష్ రెడ్డి కూడా హాజరయ్యారు. అయితే.. పోలీస్ ఉద్యోగాల భర్తీ కోసం జోవో నెంబర్ 46ను తెలంగాణ ప్రభుత్వం జారీ చేయగా.. దాన్ని డిమాండ్ చేస్తూ.. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు నిరసనకు దిగిన విషయం తెలిసిందే. జీవో నెంబర్ 46ను రద్దు చేయాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ధర్నాలు నిర్వహించారు. కాగా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి పరిస్థితులకు అనుగుణంగా జీవో 46 ను తీసుకొచ్చింది. అయితే దీని వల్ల చాలా మంది అర్హులు ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని పోలీసు ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున ఉద్యమం చేశారు. జీవో 46ను రద్దు చేయాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ను తెలంగాణ హైకోర్టు కొట్టివేయడంతో భాదితులు.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

## కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు

### తెలంగాణ సంస్కృతిపై మరోసారి దాడి చేసే ప్రయత్నం

### విజయోత్సవాల్లో ఎక్కడా తెలంగాణ సంస్కృతి కనిపించలేదు

### మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శ

**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ సంస్కృతిపై మరోసారి దాడి చేసే ప్రయత్నం జరుగుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. నిన్న విజయోత్సవాల్లో తెలంగాణ సంస్కృతి కనిపించలేదన్నారు. నిన్న కనీసం ఏ ఒక్కరిలోనైనా ఉద్యమ భావోద్వేగాలు కనిపించాయా? ఈ సంబరాల్లో ఎవరైనా జై తెలంగాణ అని నినదించారా? అని ప్రశ్నించారు. ద్రోహుల చెంత చేరి తెలంగాణ తల్లికి మోసం చేయవద్దన్నారు. పార్టీ గుర్తు ప్రచారం కోసం కాంగ్రెస్ తల్లిని ఆవిష్కరించారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ వాళ్లు తెలంగాణ ద్రోహులు... తల్లి పాలు తాగి రొమ్ము గుద్దడమనే సామెతకు వారసులని జగదీశ్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా అక్కడ పెట్టిన పాట ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ వారిని నిలువెత్తున చీల్చినా... వారి రక్తంలో ఎక్కడా తెలంగాణ ఆత్మ కనిపించదన్నారు.తెలంగాణ చరిత్రను పాతాళానికి తొక్కేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ యాసను విలన్ భాషలా... 'తెలంగాణ' అంటేనే అసహ్యించుకునే ఒక పదంలా, శాసనసభలో 'తెలంగాణ' అనే మాటనే నిషేధించే స్థాయికి వెళ్లారని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అప్పట్లో ఏదో మత్తులో పడి తెలంగాణను ఏపీలో కలిపారని, ఇప్పుడు కూడా వనరులను దోచుకునే మత్తులో పడి తెలంగాణను నామరూపాలు లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాన్నారు.



# ఆశావర్కర్లను పరామర్శించిన కేటీఆర్

## పోలీసుల పద్ధతి ఇది కాదు : కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**


పోలీసులు ఆశావర్కర్ల పట్ల ప్రవర్తించిన తీరు పద్ధతి కాదని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పోలీసుల దాడిలో గాయపడి ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరామర్శించారు. ఎవరికీ భయపడవద్దని, మీకు మేం అండగా ఉన్నామని ఈ సందర్భంగా ఆయన వారికి ధైర్యం చెప్పారు. అందరి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ ఆశావర్కర్ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు తమ వేతనాన్ని రూ.18 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు సోమవారం హైదరాబాద్‌లో ధర్నాకు దిగారన్నారు. ధర్నాలో ఉన్న ఆశావర్కర్లను చెదరగొట్టేందుకు పోలీసులు దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. మహిళలు అన్న గౌరవం లేకుండా మగ పోలీసులు వారిపై దౌర్జన్యం చేశారని, చీరకొంగులు లాగి అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు.



# నాగబాబుకు మంత్రి పదవి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

నటుడు, నిర్మాత, జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబుకు ఏపీ కేబినెట్‌లో చోటు దక్కింది. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్టు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఇంతకీ నాగబాబుకు ఏ శాఖను కేటాయిస్తారని సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఏపీ కేబినెట్‌లో 24 మంది మంత్రులున్నారు. ఏపీ అసెంబ్లీ స్థానాల ప్రకారం 25 మందిని మంత్రి వర్గంలోకి తీసుకునే వీలుంది. మిగిలిన ఆ ఒక్క మంత్రిపదవిని తాజాగా నాగబాబుతో భర్తీ చేయాలని నిర్ణయించారు. జనసేన చీఫ్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజ్ఞప్తి మేరకు నాగబాబును కేబినెట్‌లోకి తీసుకోవాలని నిర్ణయించినట్టు సమాచారం.



# వర్మకు ముందస్తు బెయిల్ మంజూరు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. వర్మపై నమోదైన మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరైంది. వర్మపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఘటనలో ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే.. దీంతోపాటు సినిమా పోస్టర్లపై అనకాపల్లి, తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లలో వర్మ మీద కేసులు నమోదు కాగా.. తాజాగా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. మద్దిపాడు పీఎస్‌లో నమోదైన కేసులో ఏపీ పోలీసులు పలు మార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ.. విచారణకు హాజరుకాని వర్మ ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశాడు. ఇటీవలే ఈ కేసులో రాంగోపాల్ వర్మకు ఏపీలో హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆర్జీవీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టిన కోర్టు ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.




# అనుభవం లేకపోవడంతోనే ప్రమాదం

**ముంబై, డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

మహారాష్ట్రలో సోమవారం రాత్రి జరిగిన బస్సు ప్రమాదానికి డ్రైవర్‌కు బస్సు నడిపిన అనుభవం లేకపోవడమే కారణమని తెలుస్తోంది. ప్రమాదానికి గురైన బస్సు నడిపిన డ్రైవర్ 'బ్రుహన్‌ముంబై ఎలక్ట్రిక్ సప్లయ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్‌లో ఎనిమిది రోజుల క్రితమే కాంట్రాక్ట్ ఉద్యోగిగా చేరినట్లు సమాచారం. అంతకుముందు అతనికి కేవలం కారు నడిపిన అనుభవం మాత్రమే ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. బస్సు నడపడం రాని వ్యక్తిని ప్రజా రవాణా బస్సుకు డ్రైవర్‌గా నియమించి ఏడుగురి ప్రాణాలు పోవడానికి కారణమైన 'బెస్ట్' పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సోమవారం రాత్రి బస్సు అదుపు తప్పి పలు వాహనాలను ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు మరణించారు. మరో 49 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో నలుగురు పోలీస్ అధికారులు కూడా ఉన్నారు.



# మరోసారి హస్తినకు సీఎం రేవంత్

## రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం

### పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం

### గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం

**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది. ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్



రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.

# చెత్తపన్ను వేసినా..చెత్త తొలగించలే

### విద్యుత్ ప్లాంట్ల నిర్లక్ష్యంతో తగ్గిన ఉత్పత్తి

### జిందాల్ ప్లాంట్‌ను పరిశీలించిన మంత్రి నారాయణ

**పల్నాడు,డిసెంబర్10 తెలుగు వెలుగు:**

గత ప్రభుత్వం చెత్తపన్ను వేసినా, చెత్తను తొలగించలేదని, చెత్త రీసైక్లింగ్ చేపట్టలేదని మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌లను వదిలేసిందని మంత్రి నారాయణ అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో 2014 నుంచి 2019 మధ్య చాలా స్టడీ చేసిన తర్వాత వేస్ట్‌తో విద్యుత్ ఉత్పత్తి చేసే ఎ÷-లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. ఏడు మున్సిపాలిటీలు, ఒక కార్పొరేషన్ నుంచి చెత్తను ఈ ప్లాంట్ కు తరలిస్తున్నారని తెలిపారు. మంగళవారం జీఎంసీ పరిధిలోని జిందాల్ ప్రాజెక్టును మంత్రి నారాయణ పరిశీలించారు. మంత్రి నారాయణతో పాటు ప్రాజెక్టును ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు , స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాబి పరిశీలించారు. మంత్రి నారాయణకు జిందాల్ పవర్ ప్లాంట్ పనులను అధికారులు వివరించారు.ప్లాంట్ నిర్వహణ, ఇతర వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పన వంద శాతం పూర్తి చేస్తామని చెప్పారు. '201419 మధ్య చాలా అధ్యయనం తర్వాత ప్లాంట్ నిర్ణయించాం. వైకాపా ప్రభుత్వం విద్యుదుత్పత్తి ప్లాంట్‌లను వదిలేసింది. 7 మున్సిపాలిటీలు, కార్పొరేషన్ నుంచి చెత్తను ప్లాంట్‌కు తరలిస్తున్నారు. 6890 మెట్రిక్ టన్నుల చెత్తలో 2,500 టన్నులను విద్యుత్‌గా మారుస్తున్నారు. కాకినాడ, నెల్లూరులో త్వరలో ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం ఒక్క ప్లాంట్ కూడా ఏర్పాటు చేయలేదు. చెత్త పన్ను తప్ప.. చెత్తను ఎలా నిర్వహించాలో గత ప్రభుత్వానికి తెలియదు. చట్ట సవరణ చేసి మరీ చెత్త పన్ను తొలగించాం' అని మంత్రి అన్నారు. 16 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్ నిర్మించినట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. వ్యర్థాల నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్‌తో ప్రజలకు ఎంతో మేలని పేర్కొన్నారు. ప్లాంట్ ఏర్పాటులో చంద్రబాబు, నారాయణ కృషి ఎంతో ఉందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి అన్నారు. విదేశీ సాంకేతికతను పరిశీలించాకే నారాయణ ఈ ప్లాంట్ నిర్మాణం చేయించారని చెప్పారు. ప్లాంట్ నిర్వహణ, ఇతర వివరాలు అడిగి మంత్రి నారాయణ తెలుసుకున్నారు. 6890 మెట్రిక్ టన్నుల చెత్తలో 2500 టన్నుల చెత్తను రెండు ఎ÷-లాంట్స్ ద్వారా విద్యుత్‌గా మారుస్తున్నారని తెలిపారు. కాకినాడ, నెల్లూరులో త్వరలో ప్లాంట్ లు ఏర్పాటు చేస్తామని అన్నారు. జగన్ ప్రభుత్వం ఒక్క ఎ÷-లాంట్‌ను కూడా



ఏర్పాటు చేయలేదని చెప్పారు. చెత్త పన్ను వేయడం తప్ప చెత్తను ఎలా ఉపయోగించుకోవాలలో వైసీపీ ప్రభుత్వానికి తెలియదని అన్నారు. చెత్త పన్ను తీసేశాం.. చట్ట సవరణ చేసి మరీ చెత్త పన్ను తొలగించామని చెప్పారు. అమృత్ పథకానికి వైసీపీ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో పథకం కింద ఇచ్చే నిధులు ఉపయోగించలేకపోయామని అన్నారు. టన్ను చెత్తను ట్రీట్ చేయాలంటే రూ.500 నుంచి రూ.750లు ఖర్చవుతుందని.. ఆ ఖర్చు తగ్గించాలంటే చెత్త తరలించడమే మార్గమని మంత్రి నారాయణ అన్నారు.జిందాల్ ప్లాంట్ ఏర్పాటులో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ కృషి ఎంతో ఉందని స్వఛ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ తెలిపారు. విదేశాల్లో ఉన్న సాంకేతికను పరిశీలించిన తర్వాత నారాయణ జిందాల్ ప్లాంట్ నిర్మాణం చేయించారని అన్నారు. చుట్టు పక్కల ప్రజలకు ఇబ్బంది లేకుండా ఈ ప్లాంట్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి జిల్లాలో ఇటువంటి ప్లాంట్లులు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో ఉన్నామని అన్నారు. జగన్ ప్రభుత్వం 85 వేల టన్నుల చెత్తను ప్రజల నెత్తిన వేసి వెళ్లిందని చెప్పారు. ఏపీని ఘన వ్యర్థాల ట్రిట్‌మెంట్‌లో ఒక మోడల్‌గా తీర్చిదిద్దుతామని కొమ్మారెడ్డి పట్టాభి రామ్ అన్నారు. 16 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంతో జిందాల్ ప్లాంట్ నిర్మాణం చేశారని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. వేస్ట్ నుంచి విద్యుత్ తయారు చేసే ఎ÷-లాంట్‌తో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. వేస్ట్ ఎక్కడిక్కడ పేరుకుపోకుండా చర్యలు చేపట్టినట్లు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

# అక్రమ వలసదారులపై అంకుశం

### చట్టబద్ధ వలసదారులకు రాచమార్గం

### మరోమారు స్పష్టం చేసిన ట్రంప్

**వాషింగ్టన్,డిసెంబర్10 తెలుగు వెలుగు:**

తాను అధ్యక్ష పదవి చేపట్టగానే అక్రమ వలసదారులు అందరినీ అమెరికా నుంచి వెళ్లగొట్టి, చట్టబద్ధంగా వలస వచ్చేవారికి మార్గం సులువు చేస్తానని కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇది భారతీయులకు శుభవార్త కావచ్చు. ఈ మేరకు ఆయన ఎన్.బి.సి. టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివిధ అంశాలు వెల్లడించారు. 'అమెరికాలో సాధికారికంగా ప్రవేశం పొందాలను కునేవారు ఈ దేశాన్ని ప్రేమించాలి. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ అంటే ఏమిటో చెప్పగలగాలి' అని ట్రంప్ అన్నారు. 'కొన్ని దేశాల జైళ్ల నుంచి నేరస్థులు నేరుగా అమెరికాకు వస్తున్నారు. అలాంటి 13,099 మంది నేరస్థులు అమెరికా వీధుల్లో స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ఈ ప్రమాదకర వ్యక్తులను మన దేశంలో ఉండనివ్వకూడదు. తక్షణం వెళ్లగొట్టాలి'అని ఉద్ఘాటించారు. అమెరికాకు అక్రమంగా వలస వచ్చిన తల్లిదండ్రుల సంతానం (డ్రీమర్స్)లో చాలామంది ఇక్కడే పుట్టి పెరిగారని, వారిలో చాలామంది గొప్ప ఉద్యోగాలు, వృత్తులు చేస్తున్నారని చెప్పారు. వారి సమస్యను పట్టించుకుంటానని స్పష్టంచేశారు. ప్రతిపక్ష డెమోక్రాట్లతో కలిసి ఒక పరిష్కారం కనుగొంటానని వివరించారు.పొరుగు దేశాలైన కెనడా, మెక్సికోల నుంచి అమెరికాలోకి లక్షల మంది అక్రమ వలసదారులు పోటెత్తుతున్నారని, దీన్ని నిరోధించకపోతే ఆ రెండు దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తానని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. దీనిపై రెండు దేశాలు



హాహాకారాలు చేయగా కెనడా, మెక్సికోలు అమెరికాలో 51వ, 52వ రాష్ట్రాలుగా చేరిపోవడం మంచిదని ఆయన సలహా ఇచ్చారు. అమెరికా ఇప్పటికే కెనడాకు 10,000 కోట్ల డాలర్లు, మెక్సికోకు 30,000 కోట్ల డాలర్ల చొప్పున రాయితీలు ఇస్తోందనీ, వీటిని కట్టిపెట్టాల్సి ఉందన్నారు. చైనా తదితర దేశాలపై సుంకాలు పెంచితే సరకుల ధరలు పెరిగి సామాన్య అమెరికన్ పౌరులు నష్టపోతారని కంపెనీల సీఈవోలు కొందరు చేస్తున్న హెచ్చరికలను ట్రంప్ తోసిపుచ్చారు. సుంకాల సాయంతో తాను యుద్ధాలు ఆపానన్నారు.

# ఉత్తరాంధ్ర రాజకీయంలో ఉత్కంఠ

**తెలుగు వెలుగు ప్రతినిధి**


యావత్ ఆంధ్రప్రదేశ్‌ల వైసీపీకి ఇది అత్యంత గడ్డుకాలం, అధికారం పోయాక నేతలు తలోదారి అవుతున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఇదే జరుగుతోంది. దాంతో అధినాయకత్వంలో నిస్సత్తువ ఆవరించింది. ఉత్తరాంధ్రలో చూస్తే వైసీపీ మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఉమ్మడి మూడు జిల్లాలూ టీడీపీకి కంచుకోటలు. టీడీపీ పుట్టిన నాటి నుంచి ఆ పార్టీనే అట్టేబెట్టుకుని ఆదరిస్తున్న ప్రాంతాలుగా ముద్రపడ్డాయి. అటువంటి ఉత్తరాంధ్రలో టీడీపీ రాజకీయ జీవితంలో తొలిసారి పరాభవం 2019లో జరిగింది. అదే సమయంలో వైసీపీని అందలం ఎక్కించి జనాలు కూర్చోబెట్టారు. అయితే అంది వచ్చిన అవకాశాన్ని వైసీపీలో నాయకులు సీనియర్లు ఎంతవరకూ సద్వినియోగం చేసుకున్నారు అన్నది పక్కన పెడితే ఈ రోజు భారీ పరాజయం మాత్రం పార్టీని కుంగతీస్తోంది. టీడీపీ మళ్లీ పుంజుకుంది. పటిష్టంగా మారింది. కూటమిలోని జనసేనకు కూడా ఉత్తరాంధ్రలో సామాజిక బలం ఉండడంతో టీడీపీకి అన్నింటా కలసివస్తోంది. ఈ క్రమంలో వైసీపీలో నిస్తేజం నిండా ఆవరించింది. నేతలు ఎక్కడికక్కడ చతికిలపడిపోయారు. రేపటి రోజు గురించి బెంగపడుతూ కాలం గడుపుతున్నారు. వైసీపీలో ఉంటే తమకు తమ వారసులకు మంచి భవిష్యత్తు దక్కుతుందా అన్న సందేహాలలో చాలామంది ఉన్నారు. మళ్లీ ఫ్యాన్ జోరు చేస్తుందా లేదా అన్న అనుమానాలు అణువణువునా నాయకులలోనే ఉండడం గమనార్హం. అనేక దశాబ్దాలుగా రాజకీయాలలో ఉంటూ గెలుపోటములు చవి చూసిన వారు సైతం 2024 ఎన్నికలలో ఓటమిలో మైండ్ సెట్ మార్చుకుంటున్నారా అన్న చర్చ కూడా సాగుతోంది. వైసీపీలో ఉంటే రాజకీయం ముందుకు సాగదు అన్న నిశ్చయానికి వచ్చిన వారు అంతా నిశ్శబ్దం అయ్యారు. అయితే వారు పార్టీలోనే ఉంటున్నారు కానీ చడీ చప్పుడూ అయితే లేదు. వైసీపీలోనే ఉంటూ ఎదురు చూపులు చూస్తున్నారు. వేరే పార్టీలలోకి వెళ్లిపోవడానికి ఉన్న పార్టీ నుంచే రాజకీయం చేసుకుంటున్నారు అన్నది కూడా ప్రచారంలో ఉన్న మాట. దాంతో పార్టీ అధినాయకత్వానికి కూడా ఈ తీరుతెన్నులు అసలు అర్థం కావడంలేదు. పార్టీలో ఉన్నట్లా లేనట్లా అన్నది సైతం బోధపడడంలేదు. పార్టీతో పట్టనట్లుగా ఉంటున్న వారు బయటకు వెళ్తే స్పష్టత వస్తుంది. కానీ అలా చేయడంలేదు, వైసీపీ నేతలుగా ఉంటూనే రాజకీయ రాయబేరాలు చేసుకుంటున్నారని అంటున్నారు. దాంతో వైసీపీలో ఏమి జరుగుతోంది అన్నది హైకమాండ్‌కు కూడా తోచని స్థితిగా ఉంది. ఉత్తరాంధ్రలో చాలామంది సీనియర్ నేతలు, రాజకీయ ప్రముఖులు కూడా ఇపుడు పార్టీ పట్ల అంత ఆసక్తిని చూపించకపోవడం విచిత్రమైన పరిణామంగానే చూడాలని అంటున్నారు. వీరి విషయంలో ఏమి చేయాలన్నది కూడా అధినాయకత్వానికి తెలియని విషయంగా మారుతోంది. పార్టీలో ఉన్న సీనియర్లను పక్కన పెట్టలేక అలాగని కొనసాగించలేక హైకమాండ్ సతమతమవుతోంది. దాంతో ఇటీవల కాలంలో ఉత్తరాంధ్రలోని పార్టీ నాయకులకు కబురు పంపుతోంది. పార్టీలో ఉంటే పదవులు ఇస్తామని మళ్లీ చురుకుగా పనిచేయాలని కోరుతోంది. అలాంటి అవకాశం ఉన్నవారంతా అధినాయకత్వం ప్రతిపాదనలకు ప్రతిస్పందిస్తారని హైకమాండ్ ఆలోచనగా ఉంది. ఒకవేళ అలా పార్టీ సూచనలను పట్టించుకోకపోతే వేరే ప్రత్యామ్నాయాలను వెతుక్కోవాలని



కూడా వైసీపీ హైకమాండ్ సీరియస్‌గానే యోచిస్తోందని అంటున్నారు. ఇదిలా ఉండగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు విషయంలోనూ పార్టీ ఇదే ప్రతిపాదన పెట్టింది. పార్టీ ఇన్‌చార్జి పదవి ఇస్తామని తెలియచేసింది. దానిని తీసుకోవడానికి ఆసక్తి లేకపోతే సమర్థులైన నాయకులను సూచించమని కూడా కోరిందని ప్రచారం సాగుతోంది. దానికి ధర్మాన ప్రసాదరావు నుంచి ఇంకా స్పందన రాలేదని అంటున్నారు. ఇదే తీరున జిల్లాలో చాలామంది నాయకులు ఉన్నారు. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ ప్రాతినిధ్యం వహించిన ఆముదాలవలసలో కొత్త ఇన్‌చార్జిని వైసీపీ నియమించింది. చింతాడ రవికుమార్‌ను అక్కడ పార్టీ నియమించి బాధ్యతలు చూసుకోమని కోరింది. దాంతో తమ్మినేని పార్టీలో ఉంటారా లేక వేరే ఆలోచనలు చేస్తారా అన్నది కూడా చర్చనీయాంశంగా ఉంది. పాలకొండలో మాజీ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి రాజకీయాల పట్ల విముఖంగా ఉన్నారని అంటున్నారు. అక్కడ పార్టీ వేరే వారిని చూసుకోవాల్సి ఉంది. విజయనగరం జిల్లాలో చూసుకుంటే మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కూడా అంత చురుకుగా లేరు అన్న వార్తలు వస్తున్నాయి. ఆయన తన రాజకీయ వారసురాలి భవితవ్యం గురించి ఆలోచిస్తున్నారని అంటున్నారు. సాలూరు నుంచి వరసగా నాలుగు సార్లు గెలిచిన మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర కూడా నిరాసక్తతగా ఉన్నారని ప్రచారం సాగుతోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో చూసుకుంటే ఎలమంచిలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు పెద్దగా సందడి చేయడంలేదు. ఆయన కాంగ్రెస్ టీడీపీ- వైసీపీ ఇలా పార్టీలు మారి వచ్చిన వారే. దాంతో వైసీపీ హైకమాండ్ ఇక్కడ కూడా వేచి చూసే ధోరణిలోనే ఉంది. ఇలా మూడు ఉమ్మడి జిల్లాలలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాలలో చాలాచోట్ల సరైన అభ్యర్థులు అయితే లేరు అన్న మాట ఉంది. అలాగని సీనియర్లను కాదంటే పార్టీలో వర్గపోరు మొదలవుతుందని ఆలోచిస్తున్నారు. అందువల్ల సీనియర్లు ఏదైనా నిర్ణయం తీసుకుంటే దానికి అనుగుణంగా పార్టీ కూడా తమదైన నిర్ణయాలు ప్రకటించాలని చూస్తోంది. దీంతో వైసీపీలో అంతటా వేచి చూసే ధోరణి కనిపిస్తోంది.

# జడ్పీటీసీ నుంచి రాజ్యసభ వరకు బీద ప్రస్థానం

**తెలుగు వెలుగు ప్రతినిధి**



బీద మస్తాన్‌రావు నెల్లూరు జిల్లాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త. బీఎమ్మార్‌గా ప్రసిద్ధుడైన ఆయన రొయ్యల వ్యాపారంలో ఉన్నారు. 1958 జులై 2న జన్మించారు. బీసీ వర్గానికి చెందిన ఆయన... మొదట చెన్నైలోని ఒక హోటల్ గ్రూప్‌లో ÷నాన్షియల్ మేనేజర్‌గా పనిచేశారు. అనంతరం రొయ్యల వ్యాపారంలో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగారు. 2001లో రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆయన బోగోలు మండలం నుంచి జడ్పీటీసీ సభ్యుడిగా తెదేపా తరఫున గెలిచారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో అల్లూరు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2009లో కావలి నుంచి తెదేపా తరఫున గెలిచారు. 2019లో నెల్లూరు లోక్‌సభ స్థానం నుంచి తెదేపా అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపా లయ్యారు. ఆ తర్వాత వైకాపాలో చేరి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

# పెద్దల సభకు వెళుతున్న సబ్ ఇంజినీర్ .

**తెలుగు వెలుగు ప్రతినిధి**



రాజ్యసభకు వెళుతున్న సానా సతీష్ బాబు కాకినాడలో దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. విద్యుత్‌శాఖలో సబ్ ఇంజినీరుగా పనిచేశారు. దాదాపు పదేళ్లపాటు ఉద్యోగం చేశారు. ఆ తర్వాత ఉద్యోగానికి రాజీనామా చేసి హైదరాబాద్ చేరుకున్నారు. మొదట నిర్మాణ రంగంలో ప్రవేశించిన ఆయన..ఆ తర్వాత పలు కంపెనీలు ప్రారంభించి వ్యాపారవేత్తగా ఎదిగారు. తన పేరు మీద ఒక ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2024 ఎన్నికల్లో తెదేపా తరఫున కాకినాడ లోక్‌సభ టికెట్ ఆశించారు. ఇటీవలే ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

# బీసీ హక్కుల నేత ఆర్.కృష్ణయ్య

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణలోని వికారాబాద్ జిల్లాకు చెందిన ఆర్.కృష్ణయ్య ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ బీసీల హక్కుల కోసం పోరాడిన నాయకుడిగా ప్రసిద్ధుడు. ఆయన 1954 సెప్టెంబరు 13న జన్మించారు. 2014లో తెదేపా తరఫున హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ ఎన్నికల్లో తెదేపా ఆయనను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది. 2018 వరకు ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు. 2022లో వైకాపా తరఫున రాజ్యసభకు వెళ్లారు. ఈ ఏడాది సెప్టెంబరు 24న పదవికి రాజీనామా చేశారు.



# స్వార్థ రాజకీయాల కోసం విగ్రహాలు మార్చడం బాధాకరం


## కేసీఆర్ పోరాటాన్ని రూపుమాపేలా సీఎం రేవంత్ ప్రయత్నాలు

## రానున్న రోజుల్లో రేవంత్‌కు గుణపాఠం తప్పదు : కవిత

**హైదరాబాద్, డిసెంబర్ 10**

**తెలుగు వెలుగు:**

స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ ఉద్యమసమయం నుంచి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం ఎంతో బాధాకరమని, దీనిని తెలంగాణ ప్రజలు హర్షించరని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్ చేసిన ఉద్యమాన్ని పూర్తిగా మర్చిపోవటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో గుండెల్లో ఎప్పటికీ ఉంటాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం మార్పునకు నిరసనగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు భయపడేవారు ఎవరూలేరన్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయి. పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది. తెలంగాణ తల్లి చేతి నుంచి బతుకమ్మను తొలగించారు. తెలంగాణ ప్రత్యేకతే బతుకమ్మ. మహిళలకేమో విగ్రహాలు.. మగవాళ్లకేమో వరాలా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని మార్చి



కాంగ్రెస్ తల్లిని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. 9 మంది తెలంగాణ కవులు, కళాకారులకు స్థలాలు, డబ్బులిస్తామన్నరు. గుర్తింపునకు మల్లు స్వరాజ్యం, విమలక్క, సంధ్య పనికిరారా అని ప్రశ్నించారు. గ్రాండ్‌గా ఉండే తల్లిని తీసేసి.. బీద తల్లిని పెట్టినమని రేవంత్ గొప్పలు చెప్తుండు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అన్ని ప్రశ్నించారు. మీ నోటి నుంచి ఎరుకల నాంచారమ్మ, బీడీ కార్మికుల మహిళల పేరు రాలేదన్నారు. ఉద్యమ కాలంలో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లిని మార్చారని విమర్శించారు. విగ్రహం పెట్టామని చెప్పి సామన్య మహిళలకు ఇచ్చిన హామీలు ఎగ్గొడతారా అని నిలదీశారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే మా తల్లి.. హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు ఎవరూ భయపడరని తెలిపారు.

# అందుకే పోరాటం చేస్తున్నా : మంచు మనోజ్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

టాలీవుడ్ యాక్టర్ మంచు మోహన్ బాబు ఫ్యామిలీ వార్ కొన్ని రోజులుగా సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇప్పటికే మోహన్‌బాబు, కుమారుడు మంచు మనోజ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది, ఈ ఘటనలో కాళ్లకు గాయాలవడంతో మంచు మనోజ్ బంజారాహిల్స్‌లోని టీఎక్స్ ఆస్పత్రిలో చేరాడు. ఈ వ్యవహారంలో ఇప్పటికే మంచు మనోజ్, మోహన్ బాబు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఇంటి దగ్గర హైడ్రామా నేపథ్యంలో నా బిడ్డలు ఇంట్లో ఉండగా ఇలా చేయడం సరికాదు. నా భార్యా పిల్లలకు రక్షణ లేకుండా పోయింది. నా భార్యాపిల్లలకు రక్షణ ఉండేందుకే బౌన్సర్లను తెచ్చుకున్నా. మా బౌన్సర్లను ఎందుకు బయటకు పంపారు. నా కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీసులను కోరా. పోలీసులను ప్రొటెక్షన్ అడిగితే నా అనుచరులను బెదిరిస్తున్నారు. వారు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. న్యాయం కోసం అందరినీ కలుస్తానన్నాడు. నేను డబ్బు కోసమే, ఆస్తి కోసం పోరాటం చేయడం లేదు. నా ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్నానన్నాడు. మనోజ్ నుంచి తనకు ప్రాణహాని ఉందని తెలియజేస్తూ రాచకొండ సీపీకి మోహన్ బాబు లేఖ రాశారు. తనకు రక్షణ కల్పించాలని రాచకొండ సీపీని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మంచు మనోజ్ పహాడి షరీఫ్‌లో తనపై 10 మంది వ్యక్తులు దాడి చేశారని, విజయ్, కిరణ్ సీసీటీవీ ఫుటేజ్ తీసుకెళ్లారని.. తనకు ప్రాణహాని ఉన్న నేపథ్యంలో రక్షణ కల్పించాలని పోలీసులను కోరాడు. ఈ వ్యవహారంలో ఇప్పటికే మంచు విష్ణు, మంచు లక్ష్మి కూడా ఎంట్రీ ఇవ్వగా.. మరి ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది తెలియాల్సి ఉంది.

**మోహన్‌బాబు ఫిర్యాదులో ఇలా..?**

రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలోని మంచుటౌన్ షిప్‌లో తాను పదేండ్లుగా నివాసముంటున్నాని మోహన్‌బాబు తన ఫిర్యాదులో తెలిపారు. తన చిన్న కొడుకు మనోజ్, కోడలు మౌనిక అనుచరులతో వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెల్లడించారు. తన 7 నెలల కూతురిని వదిలేసి మనోజ్ అతని



భార్య బయటకు వెళ్లిపోతారని, ఆ పాపను ఇంట్లో పనిచేసే మహిళనే సంరక్షకురాలిగా ఉంటుందని వెల్లడించారు. ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో మనోజ్, 30 మంది అనుచరులు దౌర్జన్యంగా ఇంట్లోకి చొరబడ్డారని, ఇంట్లో ఉన్నవారిని బెదిరించి ఇల్లు ఖాళీ చేయాలంటూ భయపెట్టారని పేర్కొన్నారు. తన ఆస్తులను కాజేసేందుకు మనోజ్ కుట్ర చేస్తున్నారని, తనకు ప్రాణహాని ఉందని, తనకు, తన ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు.

**మనోజ్ ఫిర్యాదులో ఇలా...**

ఈ నెల 8వ తేదీన ఉదయం సమయంలో గుర్తుతెలియని పది మంది వ్యక్తులు తన ఇంట్లోకి ప్రవేశించి అరుపులు, కేకలు వేశారని, అడ్డుకోబోయిన తనపై దాడి చేసి పరారయ్యారంటూ మనోజ్ సోమవారం పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దవాఖానలో చికిత్స చేయించుకున్నానని, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# అన్నయ్యకు సంక్రాంతి కానుక

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఊహించని ట్విస్ట్ ఇచ్చారు! తన అన్న నాగబాబును కూటమి తరఫున రాజ్యసభ ఎంపీగా హస్తినకు పంపుతారని అందరూ ఊహిస్తూ ఉండగా, ఆయనను ఏపీ కేబినెట్ మంత్రిని చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన జనసేన ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. కె. నాగ బాబును రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే వెల్లడించా రు. ఆయనను మొదట మంత్రివర్గంలోకి తీసుకుని ఆ తర్వాత ఎమ్మెల్సీని చేస్తారా, లేక ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత క్యాబినెట్‌లోకి తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రి వర్గంలో ఒక స్థానం ఖాళీగా ఉంది. దాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు. రాష్ట్రం నుంచి ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు అధికార కూటమి అభ్యర్థులు ఖరారయ్యారు. తెదేపా నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్‌బాబు, భాజపా నుంచి ఆర్.కృష్ణయ్యలను రాజ్యసభ అభ్యర్థులుగా ఎంపిక చేసినట్టు చంద్రబాబు ప్రకటించారు. ఇక, వారి ఎన్నిక లాంఛనమే. కేవలం ఒక రాజ్యసభ సభ్యుడిని ప్రతిపాదించేందుకు అవసరమైన సంఖ్యలో మాత్రమే ఎమ్మెల్యేలున్న వైకాపా ఈ ఎన్నికలకు దూరంగా ఉంది. వైకాపా నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ తమ పదవులకు రాజీనామా చేయడంతో.. ఈ మూడు స్థానాలకు ఇప్పుడు ఎన్నిక జరుగుతోంది. ఆర్.కృష్ణయ్య భాజపాలో, బీద మస్తాన్‌రావు, మోపిదేవి వెంకటరమణ తెదేపాలో చేరారు. వారిలో మళ్లీ ఇద్దరికి రాజ్యసభకు వెళ్లే అవకాశం దక్కింది.



# అదానీ నిరసనలో కాంగ్రెస్ ద్వంద వైఖరి

## రాహుల్ జీ మీ అడుగు జాడల్లోనే మేము

## ఎక్స్ వేదికగా కాంగ్రెస్‌ను సూటీగా ప్రశ్నించిన కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

అదానీ వ్యతిరేక నిరసనల్లో కాంగ్రెస్ ద్వంద్వవైఖరి పాటిస్తోందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. పార్లమెంట్‌లో ఒకలా, తెలంగాణ అసెంబ్లీలో మరోలా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'రాహుల్ జీ ఇది ఎలాంటి వంచన..? పార్లమెంట్‌లో అదానీ ఫొటో ఉన్న టీషర్ట్ ధరించడం మీకు సరైనదే అయితే.. మీ అడుగుజాడల్లో నడిచి తెలంగాణ అసెంబ్లీలో అదానీ రేవంత్ వ్యవహారాన్ని బయటపెట్టడానికి మాకు ఎందుకు అనుమతి లేదు..? దీనికి సమాధానం చెప్పండి' అంటూ కేటీఆర్ నిలదీశారు. ఈ మేరకు రాహుల్.. మోదీ అదానీ చిత్రాలతో ఉన్న టీషర్ట్‌లను ధరించిన ఫొటోలను ట్వీట్‌కు జతచేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.







# మూడురోజులపాటు సంతాప దినాలు

**డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మాజీ మంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూశారు. గతకొంత కాలంగా వృద్ధాప్యం రీత్యా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. మంగళవారం తెల్లవారుజామున బెంగళూరు సదాశివనగర్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో ఆయన మృతి పట్ల కర్ణాటక ప్రభుత్వం రాష్ట్రంలో మూడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించింది. డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 12 వరకూ ఎలాంటి కార్యక్రమాలు, వేడుకలు నిర్వహించడం లేదని తెలిపింది. ఆయన అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించనున్నట్లు వెల్లడించింది. దీంతో ప్రస్తుతం బెళగావిలో నిర్వహిస్తున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాలను గురువారానికి వాయిదా వేశారు. మరోవైపు ఎస్ఎం కృష్ణ భౌతికకాయానికి పలువురు ప్రముఖులు నివాళులర్పిస్తున్నారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగానికి గురయ్యారు.



# నిర్మాణాలకు సీఆర్‌డీఏ తొలి ఆమోదం

## అమరావతిపై చంద్రబాబు సర్కార్ ఫుల్ ఫోకస్

## నిర్మాణ పనులకు 11 వేల 467 కోట్లు విడుదల

**అమరావతి, డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి కొత్త ఊపిరిపోసుకుంది. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత అమరావతి సహా పోలవరంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది ప్రభుత్వం. ఈ క్రమంలో అమరావతిలో నిర్మాణాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వం.. నిధులు సమకూర్చడంపై ఫోకస్ పెట్టింది. నిర్మాణాలకు సంబంధించితాజాగా ముందడుగు పడింది. సీఆర్‌డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పనులకు 11 వేల 467 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని స్పష్టం చేసింది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా కార్యాచరణ సిద్ధమౌతుంది. ప్రభుత్వం ఆమోదించిన పనుల్లో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఎఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణాలు ఉన్నాయి. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఎఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం నిధులను వెచ్చించాలని నిర్ణయించింది. హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా 1200 ఫ్లాట్స్‌తో నిర్మించనున్న12 టవర్ల నిర్మాణానికి 984 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది ప్రభుత్వం. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగును వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరు కొండ దగ్గర రిజర్వాయర్ నిర్మాణం కోసం 1585 కోట్ల రూపాయలు వెచ్చించనుంది.రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లే అవుట్‌లలో రోడ్లు, మౌలిక వసతుల కోసం ఇప్పటికే 3,859 కోట్లు కేటాయించింది ప్రభుత్వం. జనవరిలో పనులు ప్రారంభించి, మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేసేలా అడుగులు వేస్తోంది. అమరావతి అభివృద్ధిలో భాగంగా తొలిదశలో 15 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అత్యున్నత ప్రమాణాలతో అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తారు, ట్రంకు రోడ్లను నిర్మిస్తారు. వరద నీటి నిర్వహణ పనులు, రిజర్వాయర్ల పునరుద్ధరణ, వరదను తట్టుకునే వ్యవస్థలను నిర్మిస్తారు. స్వచ్ఛమైన నీటి సరఫరా వ్యవస్థ, రోడ్లు, పార్కులు, హరిత నిర్మాణాలు చేపడుతారు. అత్యున్నత ప్రమాణాలతో ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. అందుకు అనుగుణంగానే అడుగులు పడుతున్నాయి.

# ట్రంప్ హెచ్చరికలకు చైనా దీటుగా సమాధానం

## అమెరికా-చైనా మధ్య పన్నులు ఉండవు

## టెక్ యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరు

## తమ ప్రయోజనాలను రక్షించుకుంటామన్న జిన్‌పింగ్

**న్యూఢిల్లీ,డిసెంబర్10 తెలుగు వెలుగు:**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలకు.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. అమెరికా-చైనా వాణిజ్యం గురించి ప్రస్తావించిన ట్రంప్.. చైనా వస్తువులపై భారీగా పన్నులు వేస్తానంటూ పేర్కొన్నారు. అయితే తాజాగా ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన జిన్‌పింగ్ అమెరికా-చైనా మధ్య పన్నులు, టెక్ యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరని స్పష్టం చేశారు. అదే సమయంలో తమ చైనా ప్రయోజనాలను రక్షించుకుంటామని జిన్‌పింగ్ తేల్చి చెప్పారు.మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడి కుర్చీలో కూర్చోనున్న రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్.. దౌత్యపరంగా, వాణిజ్యం సహా ఇతర రంగాల్లో అమెరికాతో వివిధ దేశాలకు ఉన్న సంబంధాలపై తన విజన్‌ను బయటపెడుతున్నారు. అయితే తాను అధికారంలోకి వస్తే.. కొన్ని దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై భారీగా ట్యాక్స్‌లు విధిస్తానని ఇప్పటికే ప్రకటించారు. ఇందులో భారత్, చైనాలు కూడా ఉన్నాయి. అయితే ఈ విషయంపై తాజాగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కౌంటర్ ఇచ్చారు. చైనా-అమెరికా మధ్య వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ట్యాక్స్, టెక్ యుద్ధాల్లో ఎవరూ విజయం సాధించలేరని స్పష్టం చేశారు.పన్నుల యుద్ధం, వాణిజ్య యుద్ధం, టెక్నాలజీ వార్ అనేవి ఆర్థిక చట్టాలకు విరుద్ధంగా నడుస్తాయని.. ఇందులో ఎవరూ విజేతలు ఉండరని తాజాగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పేర్కొన్నారు. వరల్డ్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి 10 అంతర్జాతీయ సంస్థల అధినేతలతో భేటీ అయిన జిన్‌పింగ్.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే తమ సొంత వ్యవహారాలతోపాటు అభివృద్ధి, భద్రత, సార్వభౌమాధికారాన్ని పరిరక్షించుకునేందుకు చైనా కట్టుబడి ఉన్నట్లు జిన్‌పింగ్ చెప్పారు. ఈ సందర్భంగా ప్రస్తుతం చైనాలో కొనసాగుతున్న ఆర్థిక మందగమనంపై



స్పందించిన జిన్‌పింగ్.. ఈ సంవత్సరం 5 శాతం ఆర్థిక వృద్ధి సాధిస్తామనే లక్ష్యం అందుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో చైనా కీలక పాత్ర పోషించడం కొనసాగుతుందని ఈ సందర్భంగా జిన్‌పింగ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్న జిన్‌పింగ్.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నిర్మించేందుకు అన్ని దేశాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. అయితే కొన్ని రోజుల క్రితం జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన డొనాల్డ్ ట్రంప్.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడినట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే జిన్‌పింగ్‌తో మాట్లాడానని.. ఆయన బాగా కలిసిపోయినట్లు ట్రంప్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కానీ చైనా మాత్రం ఈ విషయాన్ని స్పష్టం చేయలేదు.అమెరికా ఎన్నికల ప్రచారంలోనే.. తాను అధికారంలోకి వస్తే చైనా ఎగుమతులపై 60 శాతం పన్నులు విధిస్తానని డొనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఫెంటానిల్‌ను అరికట్టడంలో చైనా విఫలమైతే అదనంగా మరో 10 శాతం ట్యాక్స్‌లు వేస్తానని తీవ్ర హెచ్చరికలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలతో చైనా కూడా గట్టిగానే స్పందిస్తోంది. చట్టాన్ని ఉల్లంఘించి అమెరికాకు చెందిన చిప్ తయారీ సంస్థ ఎన్‌విడియాపై దర్యాప్తు చేయనున్నట్లు చైనా తాజాగా ప్రకటించింది. చైనా చిప్ తయారీ రంగంపై అమెరికా విధించిన ఆంక్షలకు ప్రతీకారంగానే చైనా ఈ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.

# పడిపోతున్న ఉష్ణోగ్రతలు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలపై చలి పంజా విసురుతున్నది. ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీతోపాటు జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, హర్యాణా, యూపీలో చలి తీవ్రత పెరిగింది. పలుచోట్ల దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంగళవారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రతలు 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. జమ్మూ కశ్మీర్‌లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గరిష్టంగా 10 డిగ్రీల సెల్సియస్, కనిష్టంగా మైనస్ 2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఇక ఉత్తరప్రదేశ్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. దీంతో ప్రజలు చలి తీవ్రతకు గజగజ వణికిపోతున్నారు. చలి మంటలతో ఉపశమనం పొందుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో 19.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. అహ్మదాబాద్‌లో మంగళవారం ఉదయం 10 గంటలకు 18 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.



# గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

## వాయిదాకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్,డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**

తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరపు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/23542187ను సంప్రదించవచ్చు.



# ఉపాధ్యాయుల ఫొటోలు అందరికీ కనిపించేలా బడుల్లో ప్రదర్శించాలి

## విద్యాసంస్థలకు రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన జారీ

**హైదరాబాద్, డిసెంబర్ 10 తెలుగు వెలుగు:**


తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్, తెలంగాణ గురుకుల విద్యాసంస్థలకు రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన జారీ చేసింది. ఆయా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఫొటోలను అందరికీ కనిపించే విధంగా బడుల్లో ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నియమించిన టీచర్ల స్థానంలో ఇతర ప్రైవేట్ వ్యక్తులు పనిచేస్తున్నారని విద్యాశాఖకు ఫిర్యాదులు అందాయని. ఇలా ఒకరికి బదులు మరొకరు పనిచేస్తున్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమ ఫొటోలను ఆయా పాఠశాలల్లో ప్రదర్శించాలని కేంద్ర విద్యాశాఖ పలుమార్లు ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కూడా పాఠశాలల్లో టీచర్ల ఫొటోలు ప్రదర్శించాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఖమ్మం జిల్లాలోని కొన్ని మారుమూల ప్రాంతాల్లో కొందరు సీనియర్ టీచర్లు ఆయా గ్రామాలకు చెందిన యువతీ యువకులకు రూ.10 వేల వరకు ఇచ్చి, వారిని బోధకులుగా నియమించినట్లు తమ దృష్టికి వచ్చిందని.. ఇదే తరహాలో హైదరాబాద్‌తోపాటు మరికొన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు ఇతర డ్యూటీ (ఓడీ) సౌకర్యం లేకున్నా పాఠశాలలకు నెలల తరబడి హాజరు కావడం లేదన్న ఆరోపణలు వెళువెత్తుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో ఇదే మాదిరి ప్రైవేట్ వ్యక్తులు టీచర్లుగా పనిచేస్తున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ విధమైన తప్పిదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, తప్పనిసరిగా అన్ని పాఠశాలలు తమ ప్రాంగణాల్లో అక్కడ పనిచేసే టీచర్ల ఫొటోలను ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ అదేశించింది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఎమ్మెస్సీ యోగా ప్రవేశాల గడువును పెంపొందిస్తూ ప్రకటన జారీ అయ్యింది. ఎమ్మెస్సీ యోగా మొదటి ఏడాది, డిప్లొమా ఇన్ యోగాలో చేరేందుకు డిసెంబరు 16 వరకు గడువు పెంచినట్లు వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్సన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ రెండో ఏడాదిలో చేరేందుకు పీజీ డిప్లొమా పూర్తి చేయాలన్నారు. ఇతర వివరాలను ఏఎన్‌యూ అధికారిక వెబ్‌సైట్ లో ఉంచామని జాన్సన్ వెల్లడించారు.

# యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూకి 90 మందికిపైగా అర్హత!

## సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు

**న్యూఢిల్లీ,డిసెంబర్10తెలుగు వెలుగు:**

యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షల ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20, 21, 22, 28, 29 తేదీల్లో మెయిన్ పరీక్షలు జరిగాయి. ఈ ఫలితాలను డిసెంబర్ 9న సాయంత్రం యూపీఎస్సీ విడుదల చేసింది. పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కు అర్హత సాధించిన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాదికి మొత్తం 1056 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు యూపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి జులై 1న ఫలితాలు వెల్లడించారు. ఆ తర్వాత సెప్టెంబర్‌లో మెయిన్స్ నిర్వహించగా తాజాగా ఫలితాలు వెల్లడించారు. యూపీఎస్సీ పరీక్షలు మొత్తం మూడు దశల్లో జరుగుతాయి. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తవగా త్వరలోనే ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూలో సత్తా చాటిన అభ్యర్థులను ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, ఇతర కేంద్ర (గ్రూప్ ఏ, గ్రూప్ బి) సర్వీసులకు ఎంపిక చేస్తారు. అయితే మెయిన్స్‌లో క్వాలిఫై అయిన వారిని మాత్రమే ఇంటర్వ్యూకి అనుమతిస్తారు.




Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690